# బైబిలు ప్రశ్నలు మరియు సమాధానములు

19 భాగములలో

బైబిలు యొక్క

ప్రశ్నలు మరియు సమాధానములు

క్రిస్టడెల్ఫియన్స్

# విషయ సూచిక

ఈ కరపత్రము గురించి ........................................ 1
హెచ్చరిక ........................................ 2
1. బైబిలు ........................................ 3
2. దేవుడు ........................................ 4
3. మనుష్యుడు ........................................ 4
4. నరకము ........................................ 6
5. యేసు క్రీస్తు : రక్షకుడు ........................................ 8
6. యేసు క్రీస్తు : ఆయన పునఃరుత్థానము ........................................ 9
7. యేసు క్రీస్తు : ఆయన ఆరోహనము ........................................ 10
8. యేసు క్రీస్తు : భూమి మీదికి ఆయన రెండవ రాకడ ........................................ 10
9. యేసు క్రీస్తు : భవిష్యత్తు రాజు ........................................ 11
10. దేవుని రాజ్యము ........................................ 12
11. సువార్త మరియు వాగ్దానములు ........................................ 13
12. పునఃరుత్థానము, తీర్పు మరియు నిత్యజీవము ........................................ 15
13. పరిశుద్ధాత్మ ........................................ 17
14. దూతలు ........................................ 20
15. పాపము, సాతాను మరియు అపవాది ........................................ 20
16. దయ్యములు మరియు అపవిత్రాత్మలు ........................................ 22
17. నిత్యజీవమునకు మార్గము ........................................ 23
18. బాప్తీస్మము ........................................ 24
19. క్రైస్తవ జీవితము ........................................ 25

## ఈ కరపత్రము గురించి

నిజమైన క్రైస్తవుడిగా మారడానికి ఉన్నటువంటి ఏకైక మార్గము విశ్వసించి మరియు బాప్తిస్మము పొందడమే (గలతీ 3:27). బాప్తిస్మమునకు ప్రధాన మార్గము వ్యక్తిగత పశ్చాత్తాపము మరియు దేవుని యందును ఆయన కుమారుడైన యేసు క్రీస్తునందును విశ్వాసముంచడము.

అయితే మనము బాప్తిస్మమునకు ముందు బైబిలు యొక్క బోధలను సరిగా అర్థంచేసుకొని వాటియందు నమ్మిక యుంచవలసిన అవసరంవుంది. (అపొ. 8:12) ఈ కరపత్రము పై విషయాలను తెలుసుకొనడానికి ఎంతో సహాయకరంగా ఉంటుంది.

ప్రతి భాగములో ఒకటి లేక అంతకంటే ఎక్కువ (1,2,3) ప్రశ్నలు ఉంటాయి. ప్రతి ప్రశ్నకు ఎ, బి, సి రూపంలో సమాధానాలుంటాయి. సమాధానాలు ఏదైనా ఒకటి మాత్రమే సూచించే విధంగా కాకుండా, అన్ని కూడా ప్రశ్నకు సంబంధించిన సమాధానమే ఇస్తాయి. కావున చదువరులు ఎంత ఎక్కువగా సమాధానములు ఇవ్వగలిగితే అంత మంచిది.

## ఈ కరపత్రాన్ని ఎలా ఉపయోగించాలి

### ★ త్వరపడవద్దు

నీ యొక్క బైబిలును త్వరపడి చదువుటకు ప్రయత్నించవద్దు. చాలామంది తమ జీవితమును సరియైన మార్గంలో ఉంచుకొనడానికి, తమ జీవితాంతము వరకు కూడా ఒకే నిర్ణయం కలిగివుండటానికి షుమారు ఒకటి, లేక రెండు సంవత్సరాల సుదీర్ఘకాలం బైబిలును పఠించవలయును. ఒకవేళ నీవు కూడా బైబిలును చాలాకాలం పఠించివున్నట్లైతే మేము అందించిన ఈ కరపత్రము ద్వారా కొన్ని నెలలలో బైబిలును గూర్చిన సమగ్రమైన జ్ఞానమును పొందగలవు.

### ★దృఢంగా ప్రయత్నించుము.

నీ యొక్క బైబిలును నీవు అవిశ్రాంతంగా పఠించుము. దృఢమైన ప్రయత్నం ఎప్పటికైనా మంచిఫలితాన్నిస్తుంది. ఎందుచేతనగా, నిత్యజీవమనునది ఎంతో గొప్ప బహుమానమై యున్నది. ప్రతి దినము కనీసం అర్థగంట సమయం బైబిలు పఠనానికి ఉపయోగించుము. అంతే కాకుండా ప్రతి దినము నీవు పఠించిన భాగము ఏమైనది అర్థం చేసుకొనడానికి ప్రయత్నించుము.

### ★ ఒక సమయంలో ఒక్క ప్రశ్నను మాత్రమే తీసుకొనుడి.

ముందుగా ప్రశ్నను మరియు దానికి క్రింద తెలిపిన సమాధానములను చదవండి. తరువాత సమాధానాలలో తెలిపిన బైబిలు రెఫరెన్సులను లేదా అధ్యాయములను బైబిలు గ్రంథమును తెరచి చదవండి. మీరు ఆ ప్రశ్నకు సంబంధించిన సంపూర్ణమైన జవాబు

పొందియున్నామని, ఆ సమాధానంతో ఏకీభవిస్తున్నామని గ్రహించిన తరువాతే మరియొక ప్రశ్నను చదవండి.

## ★ ప్రశ్న యొక్క సమాధానం మీరు గ్రహించలేకపోతే ఇతరులను అడిగి తెలుసుకొనుడి.

ఒకవేళ బైబిలుయొక్క సారాంశములు మీకు సరిగా అర్థం కాని పక్షంలో, లేక ఇచ్చిన సమాధానాలతో మీరు అంగీకరించలేని పక్షంలో క్రిస్టడెల్ఫియన్ బైబిల్ బోధకులను (టీచర్స్) వాటి విషయమై తప్పక అడిగి తెలుసుకొండి. అతడు లేక ఆమె మీకు సహాయం చేయడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు.

## ★ స్నేహితులతో కలసి చదవడం

సాధ్యమైతే ఇతరులతో కలసి బైబిలును పఠించడానికి ప్రయత్నం చెయ్యండి. మీరు బైబిలు యొక్క బోధలను అర్థం చేసుకోడానికి ఒకరితో ఒకరు సహకరించుకొనిన యెడల, స్వల్పకాలంలో సంపూర్ణమైన బైబిలు సారాంశమును గ్రహించగలుగుతారు.

## ★ అనుదినము మీ బైబిలును పఠించండి.

ఈ కరపత్రము ద్వారా మీరు బైబిలును చదవడమే కాకుండా, ప్రతిదినము ఒకటి లేక అంతకంటే ఎక్కువ అధ్యాయములను తప్పక చదవండి. దీనిని అనుసరించడానికి అనుదిన పఠన బైబిలు పట్టిక ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుంది. ( ఆ ప్రకారంగా సంవత్సరంలో బైబిలు గ్రంథములోని పాతనిబంధనను మొత్తము ఒక్కసారి, క్రొత్త నిబంధనను రెండు సార్లు చదువగలరు)

ఈ అనుదిన పఠన బైబిలు పట్టికను ఏ క్రిస్టడెల్ఫియన్ కూడిక స్థలం (Meeting place) నందుకాని లేక ఈ కరపత్రమును ప్రచురిస్తున్నవారి ద్వారా కాని పొందగలరు.

## ఒకహెచ్చరిక

ఈ కరపత్రములోని ప్రశ్న, సమాధానములను మీరు కంఠస్థము చేయవలెనా, అని ఆలోచించవచ్చును. అలా జరగాలని మా ఉద్దేశ్యం కాదు. ముఖ్యమైన విషయం ఏంటంటే బైబిలు నందున్న భావాలను, గ్రహించాలి కాని ఈ కరపత్రములోని ప్రతి పదమును ఖచ్చితముగా జ్ఞాపకము ఉంచుకొనవలెనని మా ఉద్దేశము కాదు.

ఈ కరపత్రము, దానిలోని ప్రశ్న, జవాబులను నేర్చుకొనుటకు సహాయకరంగా ఉన్నట్లైతే ఆ విధంగా చేయండి. అయితే మీరు చదివినటువంటివి లేక నేర్చుకున్నటువంటివి మరియు నమ్మినటువంటివి ఖచ్చితమైన విషయాలని దృఢంగా నిశ్చయించు కోవలసిన అవసరం

ఉంది. ఎందుకనగా వారికి తెలియని వాటిని అనుదినము అనుసరిస్తున్న ప్రజలు కాదు కానీ దేవుడు నిజమైన విశ్వాసులు కావలెనని ఆశిస్తున్నాడు.

అపొస్తలుల కాలంలో విశ్వాసులు అనేకమంది సాక్షులయెదుట అంగీకరించబడటం లేక ఒప్పుకొనబడటం సర్వసాధారణమైన విషయం (1తిమోతి 6:12) కనుక మీరు బాప్తీస్మమును పొందుటకు ముందు, బైబిలు యొక్క సత్య బోధనలను మీరు విశ్వసిస్తున్నట్లు, వాటికి అనుగుణంగా జీవించడానికి మీరు సిద్ధపడి ఉన్నట్లుగా తెలుపడానికి కొన్ని ప్రశ్నలకు సమాధానాలను చెప్పగలిగే అర్హత కలిగివుండటం అవసరమై యున్నది. ఆ ప్రశ్నలు ఈ కరపత్రములో ముద్రించిన విధంగానే ఉండకపోవచ్చు కనుక, ఈ పుస్తకములో తెలిపిన విషయాలను సంపూర్ణంగా గ్రహించనంతవరకు అలాంటి ప్రశ్నలకు సమాధానాన్ని చెప్పలేరు.

కనుక ఈ పుస్తకములో ప్రచురించిన ప్రశ్న, సమాధానాలను కంఠస్తము చేయవలెనని నిర్ణయం తీసుకున్నవారికి మా యొక్క సలహా ఒక్కటే, అదేమనిన, మీరు వాటి యొక్క సంపూర్ణమైన అర్థాన్ని గ్రహించి, ఖచ్చితమైనవే అని లేక రూఢియని తెలిసికొనేంతవరకు కంఠస్తము చేయరాదు.

# 1. బైబిలు

## 1.1 బైబిలు ఒక ప్రత్యేకమైన పుస్తకంగా ఎందుకువున్నది?

(ఎ) దేవుడు, యేసు క్రీస్తు మరియు రక్షణను గురించిన నిజమైన జ్ఞానమును బోధించు ఏకైక పుస్తకము బైబిలే గనుక. (హెబ్రీ 1:1-2; కీర్తన 138:2; 2తిమోతి 3:16; కీర్తన 119:160).

(బి) ఈ గ్రంథము దేవుని పరిశుద్ధాత్మ చేత నడిపింపబడి మనుష్యుల చేత వ్రాయబడినది గనుక (2పేతురు 1:21; 1పేతురు 1:11; హెబ్రీ 1:1-2).

(సి) బైబిలు, దాని బోధలను విశ్వసించి, వాటి ప్రకారము అనుసరించు ప్రతి ఒక్కరికి నిత్యజీవమును వాగ్దానము చేయుచున్నది. (యోహాను 17:3; రోమా 2:7; 2పేతురు 1:11).

## 1.2 బైబిలు యొక్క బోధలను వాటి సంపూర్ణ అర్థాలను మనము ఏ రీతిగా గ్రహించగలము?

(ఎ) దాని యొక్క వర్తమానమును అర్థం చేసుకొనడానికి దేవుని యొక్క సహాయాన్ని లేక ఆశీర్వాదాన్ని ప్రార్థనా పూర్వకంగా ఆశిస్తూ, అనుదినము బైబిలును పఠించడం ద్వారా (1తిమోతి 4:13; కీర్తన 119:103-105; యిర్మియా 15:16; 9:24).

(బి) బైబిలు తనకు తానుగా అంతరార్థాన్ని బోధించే విధంగా ఉన్నది. బైబిలులోని కొన్ని భాగాలను

అర్థము చేసుకొనడానికి ఇతర భాగాలు సహాయకరంగా ఉంటున్నవి. (లూకా 24:25-27; 1కొరింథీ 2:13)

## 2. దేవుడు

### 2.1 దేవుని గురించి బైబిలు ఏమని బోధిస్తున్నది?

(ఎ) ఆయన మాత్రమే సత్యవంతుడైన దేవుడు (యెషయా 44:8; 45:5; నిర్గమ 20:3; ఎఫెస్సీ 4:6)

(బి) దేవుడు ఆత్మ స్వరూపి (యోహాను 4:24)

(సి) దేవుడు సమస్తమైన వాటియొక్క సృష్టికర్తయై యున్నాడు. ( ఆది. 1:1 యెషయా 45:18)

(డి) దేవుడు సమస్తమును తన ఆధీనంలో ఉంచుకొనియున్నాడు. ఆయనకు సమస్తము తెలిసేవున్నవి. మన హృదయాలోచనలు కూడా ఆయనకు తెలిసేవున్నవి.

(ఇ) దేవుడు ఒక్కడే, ముగ్గురు కాదు. (ద్వితి. 6:4; 1కొరింథీ 8:6; మలాకీ 2:10; మార్కు 12:29)

(ఎఫ్) దేవుడు సత్యవంతుడు మరియు పరిశుద్ధుడు (నిర్గమ 15:11; యెషయా 6:3; కీర్తన 19:9)

(జి) దేవుడు కనికరము మరియు దయ కలిగినవాడు (నిర్గమ 34:6; రోమా 2:4; కీర్తన 103:8-14)

(హెచ్) దేవుడు నీతిమంతుడు, మంచివారికి ప్రతిఫలమిచ్చి దుష్టులను శిక్షించువాడై యున్నాడు. (ద్వితి. 32:4; కీర్తన 145:20; రోమా 1:18)

(ఐ) దేవుడు ఈ భూమియొక్కయు మనుష్య జాతి యొక్కయు భవిష్యత్తును గూర్చి ఒక సంకల్పము కలిగి - యున్నాడు. (సంఖ్యా 14:21; యెషయా 45:18; ప్రకటన 21:1-4)

(జె) దేవుడు, ప్రభువైన యేసు క్రీస్తుకు తండ్రియై యున్నాడు (మత్తయి 3:17; లూకా 1:31-35; హెబ్రీ 1:2-5; 1పేతురు 1:3)

## 3. మనుష్యుడు

### 3.1. మనుష్య జాతి ఏ రీతిగా చేయబడింది?

(ఎ) మనుష్యుడు "దేవుని పోలికచొప్పున" సృష్టింపబడినాడు. మొదటి మనుష్యుడు నేల మంటితో దేవుని చేత చేయబడినాడు. దేవుడు అతనిలోకి జీవ వాయువును ఊదగా నరుడు జీవించు ప్రాణి అయ్యాడు. (ఆది 1:27; ఆది 2:7)

## 3.2 మనుష్యుడు జంతువుల నుంచి సంక్రమించినాడు అనే సిద్ధాంతమును బైబిలు సమర్థిస్తున్నదా?

(ఎ) లేదు. దేవుడు మొట్టమొదటి మనుష్యుడైన ఆదామును, మరియు మొదటి స్త్రీయైన హవ్వను సృష్టించియున్నాడని సమస్తమానవాళి వారిరువురి వంశికులే అని తెలియజెప్పడం ద్వారా పై సిద్ధాంతమును త్రోసివేస్తున్నది. (ఆది. 1:27; 3:20; మత్తయి 19:4; రోమా 5:12).

## 3.3 మానవులందరూ మరణమునకు లోనవుతారని బైబిలు ఏరీతిగా స్పష్టపరుస్తున్నది?

(ఎ) ఆదాము దేవునికి అవిధేయత చూపించియున్నాడు. దానికి శిక్షగా అతను మరణమునకు గురిఅయ్యాడు. ఈ మరణము యొక్క శాపము ఆదాము నుంచి మనకు కూడా సంక్రమించింది. ఎందుచేతననగా మనము ఆదాము యొక్క వారసులమైయున్నాము. ఆయన ద్వారా మనము ప్రకృతి సిద్ధంగా దేవునికి అవిధేయులై యున్నాము. (ఆది. 3:1-19; రోమా 3:9-10; యిర్మియా 17:9; మార్కు 7:21-23; రోమా 5:12).

## 3.4 పాపము అనగా నేమి?

ప్రతి సారి దేవుని యొక్క ఆజ్ఞలలో ఏదో ఒకదాని విషయంలో మనం తొట్రిల్లుతుంటాము, అదే పాపము. మనము పాపము చేస్తున్నామని గ్రహించకపోవడం కూడా పాపమే. (1యోహాను 3:4; లేవీ 4:21).

## 3.5 మనుష్యులు ఎందుకు మరణిస్తున్నారు?

(ఎ) పాపమునకు విధించిన శిక్షయే మరణము ( ఆది. 2:11; రోమా 6:23; యెహెజ్కేలు 18:4)

## 3.6 ప్రజలు మరణించినప్పుడు వారికి ఏం జరుగుతుంది?

(ఎ) ప్రజలు మరణించినప్పుడు వారు సంపూర్ణంగా జీవమును కోలిపోవుదురు. మరణించిన వారు ఎంతమాత్రము ఆలోచన కానీ, ఏదైనా పని చెయ్యటం, కానీ లేక దేని గురించియైనా స్పందించటం చెయ్యరు. ఎంతమాత్రము స్పృహలేని, గాఢ నిద్రాస్థితిలో ఉంటారు. (కీర్తన 6:5; 49:12; 14,20; కీర్తన 146:3-4; ప్రసంగి 9:5-6; యోహాను 11:11-14)

## 3.7 నాయొక్క శరీరము మరణించిన తరువాత నా ఆత్మ ఇంకనూ జీవించియుండునా?

(ఎ) లేదు. బైబిలు అమర్త్యమైన (మరణములేని) ఆత్మ గురించి ఎప్పుటనూ తెలుపలేదు ఈ

"ఆత్మ" అను పదము జీవించియుండు ప్రతిప్రాణికి కూడా ఉపయోగింపబడింది - మనిషి, జంతువు, పక్షి, చేప మొదలగునవి. ఆత్మలు చనిపోగలవు గనుక, చనిపోవును అని బైబిలు బోధిస్తున్నది. ఆదికాండము 1:21 మరియు 1:24లో ఉన్న "జీవించుప్రాణి" అను వాక్యము ఆదికాండము 2:7లో ఉన్న "జీవించు ఆత్మ" అను వాక్యము ఒక్కటే. ఇదేపదము "మరణించిన ఆత్మ" అని హెబ్రీభాషలో ఉండగా, "మరణించిన వ్యక్తి" అని సంఖ్యాకాండము 6:6లో వాడబడింది. (సంఖ్యా 31:28; యెహెజ్కేలు 18:4, 20; కీర్తన 89:48)

## 3.8 ప్రస్తుత జీవితము తప్ప ఏరకమైన నిరీక్షణ ఏమైనా మనకు ఉన్నదా?

(ఎ) అవును, అయితే యేసు క్రీస్తునందు మాత్రమే. ఆయన పాపమును మరియు మరణమును జయించియున్నాడు. ఆయన తిరిగి ఈ భూమి మీదికి వచ్చినప్పుడు మృతులు లేపబడి తీర్పునొందుదురు. ఆయనయందు విశ్వాసము కలిగి యుండినటు వంటివారు, ఆయన రాజ్యములో నిత్యజీవముతో ఉండులాగున ఆశీర్వదింపబడుదురు. (2తిమోతి 1:10; 1కొరింథీ 15:21-23; దానియేలు 12:2-3; యోహాను 5:28-29; మత్తయి 25:31-34)

**(మనుష్యుని గురించిన సమగ్రమైన సమాచారమును 12వ భాగములో చూడగలరు)**

# 4. నరకము (Hell)

## 4.1 నరకము అనగా నేమి?

(ఎ) ఆదిమ గ్రీకు భాషలో వాడబడిన హేడెస్, మరియు గెహెన్నా అను రెండు పదాలకు, క్రొత్తనిబంధన (English) గ్రంథమందు, నరకము (Hell) అను పదము మాత్రమే ఉపయోగించియున్నారు. ఆసియాలోని వివిధ భాషల్లో ఉన్న బైబిలు నందు, ఇంగ్లీషు బైబిలులో కంటే ఎంతో స్పష్టంగా తర్జుమా చేసారు. పైతెలిపిన రెండు పదాలు (హెడెస్, గెహెన్నా) లేక "నరకములు" ఒకప్పుడు వివిధకాలములలో ఈ భూమి మీద ఉన్నవే. హేడెస్ అనునది క్రీస్తు తిరిగి వచ్చేంతవరకు మాత్రమే ఉండెడిది, గెహెన్నా అనునది ఆయన తిరిగి వచ్చిన తరువాత మాత్రమే ఉండెడిది. (ప్రకటన 1:8లో ఉన్న హేడెస్ అనుదానికి మరియు గెహెన్నా అనివున్న లుకా 12:5తో పోల్చి చూడుము).

## 4.2 హేడెస్ అనగా నేమి?

ఇంగ్లీషు బైబిలు నందు ఎన్నో పర్యాయములు వాడబడిన నరకము (Hell) అను పదము ఆదిమ గ్రీకు భాషలోని "హేడెస్" అను పదమునకు బదులుగా వాడబడినది. ఈ "హెడెస్" అనుదానికున్న మరియొక పేరే సమాధి (Grave). ఈ సమాధి అనునది పాతనిబంధన లోని "

షియోల్ ''(Sheol) అను పదానికి మారుగా వాడబడినది, ఇదే పదము క్రొత్త నిబంధనలో కూడా ఉపయోగించారు. ''హేడెస్'' నందు లేక ''షియోల్'' నందు, తెలివి కానీ, ఏరకమైన ఉపాయమును, పని, జ్ఞానము అనునవి ఉండవు. అదే సమాధి (Grave) (ప్రసంగి 9:5,10;యెహెజ్కేలు 32:27-29; మత్తయి 11:23, 16:18)

## 4.3 హేడెస్ (సమాధికి) నకు ఎవరు వెళ్తారు?

మంచివారు కానీ, చెడ్డవారు కానీ పునఃరుత్థానము వరకు నిద్రాస్థితిలోనికి వెళ్తారు. యేసు క్రీస్తు సమాధిచేయబడినప్పుడు ఆయన పాతాళములో ఉంచబడినాడు (హేడెస్) మరియు ఆయన తిరిగి లేపబడినప్పుడు పాతాళము నుంచి (హేడెస్) బయటికి వచ్చాడు. (అపొ. 2:27-31)

## 4.4 నరకాగ్ని అనగా నేమి?

(ఎ) క్రొత్తనిబంధన మొట్టమొదట గ్రీకులో వ్రాయబడివుంది. ఎప్పుడైతే యేసు క్రీస్తు ''నరకాగ్ని'' అను పదాన్ని ఉపయోగించాడో అది గ్రీకు పదమైన ''గెహెన్నా యొక్క అగ్ని'' అను పదానికి మారుగా ''నరకాగ్ని'' అని తర్జుమాదారులు ఉపయోగించారు. (మత్తయి 10:28; యాకోబు 3:6).

## 4.5 గెహెన్నా అనగా నేమి?

(ఎ) ఇది నిజానికి భూమి మీద ఉన్న ఒక స్థలమునకు పేరు. యెరూషలేమునకు దక్షిణ - పడమరవైపునవున్న హిన్నోము లేక గెహెన్నాలోయ, పాతనిబంధన కాలములో ఇశ్రాయేలీయులు తమ పిల్లలను బలిచేసి అక్కడవున్న మంటల్లో వేసేడివారు (యిర్మీయా 32:35) ఆ తరువాత కాలంలో యెరూషలేము పట్టణములోని చెత్తను అంతటిని ఆ లోయలో వేసి కాల్చేడివారు. ఈ మంటలు నిత్యము ఉండేవి. కనుక క్రొత్త నిబంధనలో ఈ యొక్క అగ్నిని, అనగా శాశ్వతంగా చెత్తనంతటిని దహింపజేసే గెహెన్నా అనుదానిని దుష్టులను నశింపజేయుదానికి సాదృశ్యంగా వాడబడింది. ఎప్పుడైతే ప్రభువైన యేసు ఈ ''గెహెన్నా'' అను పదమును ఉపయోగించాడో అది ఒక ఉపమానంలో మాత్రమే వాడియున్నాడు. అంతే కాకుండా పాత మరియు క్రొత్త నిబంధనలో అక్షరార్థంగా వాడబడిన ఈ పదం, అంత్యదినమున గెహెన్నా లోయ దగ్గరే దుష్టులు నశింప జేయబడుదురు అని భావించడం అసాధ్యం కాకపోవచ్చు. (యెషయా 66:24; మార్కు 9:44,46, 48; 2థెస్స 1:8-9)

# 5 యేసు క్రీస్తు – రక్షకుడు

## 5.1 యేసు క్రీస్తు ఎవరు?

(ఎ) యేసు క్రీస్తు దేవుని యొక్క అద్వితీయ జనితైక కుమారుడు. ఆయన భౌతిక పరమైన తండ్రిని కలిగిలేడు కానీ, కన్య మీద దేవుని పరిశుద్ధాత్మ శక్తి దిగివచ్చి అద్భుతమైన క్రియ ద్వారా గర్భము ధరించిన ఆయన యొక్క తల్లిని మాత్రమే కలిగివున్నాడు. (లుకా 1:32, 35; మత్తయి 1:20-25; 3:17; యోహాను 1:49; యోహాను 10:36)

(బి) ఆయన ఎప్పటికి మానవ సహజ సిద్ధమైన స్వభావాన్నే కలిగి యున్నాడు. మనుష్యులవలె బాల్యం నుంచి యవ్వనస్తుడుగా ఎదిగాడు, ఆయన దప్పికగొన్నాడు, ఆకలిగొన్నాడు, దుఃఖించాడు, బాధపడ్డాడు, మనుష్యులందరివలె మరణించాడు (హెబ్రీ 2:11; లుకా 2:52; యెషయా 53:3; యోహాను 11:35; 19:33)

## 5.2 దేవుని కుమారుడైన యేసుకు అప్పగింపబడిన పని ఏమి?

(ఎ) ఆయన యొక్క తండ్రి అనగా సర్వశక్తి మంతుడైన దేవున్ని మనుష్యులు గ్రహించగలిగే విధంగా బయలుపరచడం (యోహాను 1:18; 12:45; 14:9; 17:6,26)

(బి) ఆయన తండ్రియొక్క మహిమాన్వితమైన లక్షణములను చూపించడం - పరిశుద్ధత, నిజాయితీ మరియు ప్రేమ. (యోహాను 1:14-17, రోమా 3:24-26)

(సి) మనుష్యులకు క్రైస్తవ సేవ గురించి మరియు విధేయత గురించి తెలియజెప్పడం (లుకా 22:42; యోహాను 5:30; 8:29)

(డి) సువార్తను ప్రకటించడం కొరకు (లూకా 4:18; 9:6 మరియు 20:1)

(ఇ ) మనందరికోసము మరణించడం కొరకు (యోహాను 10:11,15; అపో. 2:23)

(ఎఫ్) మనల్ని తిరిగి దేవుని దగ్గరకు తీసుకొని వచ్చుటకు (ఎఫెసీ 2:16, రోమా 5:10; యోహాను 14:6)

## 5.3 ప్రభువైన యేసు మనల్ని తిరిగి దేవుని దగ్గరకు ఏరీతిగా తీసుకురాగలడు?

(ఎ) మనము తమ తండ్రి నుంచి పారిపోయిన పిల్లల వంటివారము. మనము మనయొక్క పాపముల వలన దేవుని నుంచి వేరుపడినవారము. అయితే యేసు తన పాపరహిత జీవితము వలన మరియు తనను తాను సిలువకు అప్పగించుకొనుట వలన మనలను తిరిగి దేవునికి సమీపముగా తీసుకురాగలుగుతాన్నాడు. ఎందుచేతననగా అతను మరియ కుమారునిగా మనుష్య స్వభావమును, పరిశుద్ధాత్మ శక్తి వలన జన్మించియున్నాడు గనుక దేవుని కుమారుని గాను ఉన్నాడు.

(హెబ్రీ 2:14; 2:17-18)

(బి) కనుక ఆయన మనకొరకు దేవుని ప్రతినిధిగాను మరియు దేవుని వద్ద మన ప్రతినిధిగాను యేసు ప్రభువు ఉన్నాడు. అందుకనే పరిశుద్ధ గ్రంథము ఆయనను "మధ్యవర్తి" అని సంభోదిస్తుంది. (అనగా దేవునికిని మరియు మనకు "మధ్యలో ఉన్నవాడు") ఒక మనిషిగా మన ప్రభువు మనవలెనే శోధింపబడినాడు. అయితే మనవలేకాకుండా ఆయన పాపమును జయించియున్నాడు. ఆయన దేవుని చిత్తమునకు అన్ని విషయాలలో విధేయత చూపించియున్నాడు. మరి ముఖ్యంగా మన పాపముల విషయములో శిలువవేయబడి మరణించు విషయములో ఆయన దేవుని చిత్తమును నెరవేర్చియున్నాడు. (1తిమోతి 2:5; హెబ్రీ 4:15-16)

(సి) క్రీస్తు యొక్క క్రియలన్నిటి విషయములో మనము నమ్మికయుంచి, ఆ నమ్మకమును బాప్తీస్మము ద్వారా క్రియా రూపంలో ఉంచినట్లైతే, దేవుడు మనయొక్క పాపములను క్షమించి మనలను తనకు కుమారులగాను కుమార్తెలగాను స్వీకరించగలడు. (2కొరింథీ 5:21; రోమా 8:2-4)

## 6. యేసు క్రీస్తు – ఆయన పునరుత్థానము

### 6.1 యేసు మరణించిన తరువాత, ఆయనకు ఏం జరిగింది?

(ఎ) ఆయన పాతిపెట్టబడినాడు, అయితే మూడవ దినమున దేవుడు ఆయనను నిత్యము జీవించులాగున మరణము నుంచి శరీరముతో లేపియున్నాడు. (మత్తయి 27:57-60; మత్తయి 28:1-7; రోమా 1:4; 1కొరింథీ 15:3,4,20; ప్రకటన 1:18; లూకా 24:39; అపో. 2: 30-32, 13:15, 4:10, 5:30-31)

### 6.2 ఇది ఎందుకు జరిగింది?

(ఎ) ఎందుకనగా ఆయన పాపరహితుడు కనుక, ఆయన మరణమును సంపాదించుకొనలేదు - పాపము యొక్క జీతము మరణము, అని బైబిలు బోధిస్తున్నది. కనుక దేవుడు ఆయనను మరణము నుంచి లేపియున్నాడు. (రోమా 6:23; అపో. 2:24; ఫిలిప్పి 2:8)

(బి) దేవుడు యేసును మరణమునుంచి లేపుటవలన యేసు యొక్క అడుగుజాడల్లో లేక మార్గంలో జీవించేవారికి, ఆయన ఇచ్చే ప్రతిఫలమును బయలుపరచియున్నాడు. మనము క్రీస్తునందు విశ్వాసముంచి మరియు ఆయనకు విధేయత కలిగి ఆయనను అనుసరించి జీవించడానికి మనస్ఫూర్తిగా ప్రయత్నించిన యెడల మనము కూడా అంత్యదినమున మరణము నుంచి లేపబడతాము. (1కొరింథీ 15:21, 23; 2కొరింథీ 4:14) 12వ భాగమును కూడ చూడుము.

## 7. యేసు క్రీస్తు – ఆయన ఆరోహణము

### 7.1 ప్రభువైన యేసు పరలోకమునకు ఎందుకు వెళ్ళియున్నాడు?

(ఎ) ఆయన మరణము నుంచి పునరుత్థానము నొందిన నలభైదినముల తరువాత ప్రభువైన యేసు పరలోకమందున్న దేవుని సన్నిధికి కొనిపోబడినాడు. దేవుడు ప్రతి మనుష్యుని కంటెను, దూతల కంటెను ఆయనకు ఎంతో గొప్ప స్థానమును దయచేసియున్నాడు. దేవుడు రెండవస్థానమును, విశ్వమంతటిలోను, ఆయన తరువాత ఆయన కుమారుడైన యేసుకు ఇచ్చియున్నాడు. (హెబ్రీ 1:3-4; ఫిలిప్పి 2:9-10; ప్రకటన 5:12-13)

(బి) మన యొక్క ప్రార్థనలను దేవునికి వినిపించడానికి యేసు క్రీస్తు దేవుని ఏకైక యాజకుడై యున్నాడు. అంతే కాకుండా ఆయన కూడా మనకొరకు దేవుని ప్రార్థిస్తూవున్నాడు. (రోమా 8:34; హెబ్రీ 4:14-15; 7:24-27)

## 8. యేసు క్రీస్తు – భూమి మీదికి ఆయన రెండవ రాకడ

### 8.1 యేసు క్రీస్తు ఈ భూమి మీదికి తిరిగి వస్తాడని మనం ఏ రీతిగా తెలుసుకొనగలం?

(ఎ) దేవుడు పాత నిబంధనలో ఈ విషయాన్ని వాగ్దానం చేసియున్నాడు. (కీర్తన 110:1-2; దానియేలు 7:13-14)

(బి) ప్రభువైన యేసు తాను తిరిగి వస్తానని తన శిష్యులకు వాగ్దానము చేసియున్నాడు. (మత్తయి 16:27; ప్రకటన 22:12)

(సి.) దేవుని యొక్క దూతలు ఆయన ఆరోహనమై వెళ్ళిన రీతిగానే తిరిగి ఈ భుమి మీదికి వస్తాడని ఆయన శిష్యులకు వాగ్దానం చేసియున్నారు. (అపో. 1:1)

(డి) అపోస్తలులు ఆయన యొక్క రెండవ రాకడను గూర్చి ప్రకటించియున్నారు. (అపో. 3:20-21; 1థెస్స 4:16)

### 8.2 ఆయన ఎప్పుడు వస్తాడు?

(ఎ) ఆ దినము గురించి, ఆ గడియ గురించి ఎవరకీ తెలియదు (మార్కు 13:32). అయితే దేవుడు నిర్ణయించిన మరియు భవిష్యత్తులో అతి సమీపమున ఉన్న కాలంలో యేసు వచ్చును.

### 8.3 యేసు యొక్క రాకడ సమీపమున ఉన్నదనుటకు ఏమైనా సూచనలు కలవా?

(ఎ) యూదులు ఇశ్రాయేలు యొక్క భూభాగమునకు తిరిగి చేరుకున్నారు. అంతే కాకుండా

యెరూషలేము అన్యుల పరిపాలనలో లేదు. (లూకా 21:24)

(బి) ఎన్నో ఇబ్బందులు, భయము, మరియు దుష్టత్వము అనునవి ప్రపంచమందు మిక్కిలి హెచ్చుగా ఉన్నవి. (లూకా 21:25-26) మరియు (మత్తయి 24:36-41; 2తిమోతి 3:1-4; యెహెజ్కేలు 37:21-28)

(సి) వంద సంవత్సరాల క్రితం ఇశ్రాయేలు ఒకజాతిగా ఉండెడిది కాదు. ఆ కాలమందు ఇశ్రాయేలు భూభాగమంతా తర్కీషువారి పీదులతోను, ఎంతో మంది అరబ్బులతోను కేవలము కొన్నివేల సంఖ్యలో యూదులతోను నిండియుండేది. అయితే ఈ దినమున ఇశ్రాయేలు ఎంతో బలమైన జాతిగాను షుమారు 60 లక్షల యూదులతోను నిండివున్నది. దేవుని రాజ్యము అతి సమీపముగా ఉన్నదనుటకు ఇది ఎంతో స్పష్టంగా ఉన్న సూచనయై యున్నది. (యిర్మియా 30:3, 21-24; యెహెజ్కేలు 36:24-28; 37:21-28)

## 9. యేసు క్రీస్తు – భవిష్యత్తు రాజు

### 9.1 యేసు క్రీస్తు రాజు అవ్వడానికి జన్మించియున్నాడా?

(ఎ) అవును. యేసు యూదుల రాజుగా జన్మించి యున్నాడు. పిలాతు సమక్షంలో ఆయన రాజు అని చెప్పుకొనియున్నాడు. మరియు ఆయన మరణించినప్పుడు ఆయన తలకుపైగా "నజరేయుడైన యేసు యూదుల రాజు" అని వ్రాయబడెను. ఆయన రాజులకు రాజుగా ఉండును. (మత్తయి 2:2; యోహాను 18:37; 19:19; కీర్తన 72:11; ప్రకటన 19:16)

### 9.2 యేసు యూదుల మీద పరిపాలనను ఎప్పుడు ప్రారంభించును?

(ఎ) ఆయన మరల తిరిగి వచ్చినప్పుడు. (మత్తయి 19:28; లూకా 19:11-12, 15)

### 9.3 యేసు క్రీస్తు ఎక్కడ నుండి పరిపాలన ప్రారంభించును?

(ఎ) ఆయన యెరూషలేములో నున్న దావీదు సింహాసనము మీద ఆసీనుడగును (లూకా 1:32; యెషయా 9:6-7; మత్తయి 5:35; జెకర్యా 6:12-13)

### 9.4 యేసు క్రీస్తు యూదులను మాత్రమే పరిపాలించునా?

(ఎ) లేదు. ఇశ్రాయేలు ఆయన పరిపాలనకు మొట్ట మొదటి జాతి అగును. అయితే ప్రపంచంలోని ప్రతి జాతిని (రాజ్యమును) ఆయన పరిపాలించును (యిర్మియా 23:5-6; కీర్తన 72:8; యెషయా 2:34; జెకర్యా 14:9)

## 10. దేవుని రాజ్యము

### 10.1 దేవుడు ఇంతకు ముందెన్నడూ భూమి మీద రాజ్యమును కలిగియున్నాడా?

(ఎ) అవును. ఇశ్రాయేలు రాజ్యము దేవుని యొక్క రాజ్యము అని పిలువబడినది. ఎప్పుడైతే యేసు క్రీస్తు తిరిగి వస్తాడో ఆ సమయమున ఇశ్రాయేలుకు తిరిగి ఆయన రాజ్యమును స్థాపిస్తాడు. అయితే రాబోవు ప్రభువు యొక్క రాజ్యము, ప్రాచీన ఇశ్రాయేలు రాజ్యము కంటే ఎంతో ఉన్నతమైనదిగా ఉండును. (1దినవృ 28:5; 2దినవృ 13:8; యెహెజ్కేలు 21:25-27; లూకా 1:32-33)

### 10. 2 దేవుని రాజ్యంలో ఎవరు జీవిస్తారు?

(ఎ) మనము దేవుని యొక్క వాగ్దానములను విశ్వసించి ఆయనకు విధేయత చూపించిన యెడల, యేసు తిరిగి వచ్చినప్పుడు ఆయన మనలను అక్షయులుగా చేయును. ఆ తరువాత ఆయన రాజ్యపరిపాలనకు మనము కూడా ఆయనకు సహాయకరంగా ఉంటాము. రక్తమాంసములు కలిగిన సాధారణ మానవులు అనగా అంత్యదినములలో ఇంకా జీవించివుండినటువంటివారు కూడా దేవుని రాజ్యంలో ఉంటారు. అక్షయులైన పాలకులు దేవుని యొక్క మార్గములను వారికి బోధిస్తారు. (మత్తయి 19:27-29; లూకా 19:15-19; ప్రకటన 5:10; 20:6; యెషయా 65:20-22 జెకర్యా 14:16-18)

### 10.3 దేవుని యొక్క రాజ్యంలో జీవిత విధానము ఏరీతిగా ఉండును?

(ఎ) రక్తమాంసముల సంబంధమైన ప్రజలు ఈ భూమి మీద వ్యవసాయం చేస్తారు. వారి యొక్క పని, వారికి మంచి ప్రతిఫలమును మరియు ఆనందమును కలుగజేయును. ఆ కాలమున ప్రజలందరు సత్యవంతుడైన దేవుని మాత్రమే ఆరాధింతురు. మరియు ఆయన ఆజ్ఞలన్నిటి ప్రకారము అనుసరించి జీవించుదురు. దేవుడు వారికి ఆనందమును కలుగజేసి వారి అనారోగ్యములన్నింటిని స్వస్థపరచును. ఇక ఎంతమాత్రము యుద్ధము మరియు దుఃఖము ఉండనే ఉండదు. కొంతకాలము తరువాత చివరి పునఃరుత్థానము మరియు తీర్పు జరుగును. విశ్వాసులకు అక్షయత అనుగ్రహింపబడును. (యెషయా 2:34; 11:1-9; 35; కీర్తన 72:; 1కొరింథీ 15:24, 28, ప్రకటన 20:12-18; 21:4)

### 10.4 ఇప్పుడు దేవుని రాజ్యము మన మధ్యవున్నదా? (లేక) దేవుని రాజ్యప్రభావము ప్రస్తుత దినములలో ఉన్నదా?

(ఎ) యేసు ఈ భూమిమీదికి తిరిగి వచ్చేంతవరకు ఈ లోకరాజ్యములు దేవుని రాజ్యములుగా

మారవు. (దానియేలు 2:44; 2:27; ప్రకటన 11:15-18) అయితే దేవుడు సృష్టి ప్రారంభము మొదలుకొని నేటి రాజ్యములన్నిటి విషయములో, ఆయనే పరిపాలన చేస్తూవున్నాడు. (కీర్తన 104:1 మరియు దానియేలు 4:17)

(బి) యుగయుగాల నుంచి కూడా దేవుడు స్త్రీ, పురుషులందరిని రాబోవు రాజ్యములోని మహిమగల దేవుని కుటుంబమునకు వారసులు కావలెనని పిలుస్తూనే ఉన్నాడు. (అపో. 15:14; 1పేతురు 2:9; ప్రకటన 1:6) ఆ రకమైన ప్రజలు దేవుని రాజ్యమును గూర్చిన సువార్తను నమ్మి,స్వీకరించి దాని ప్రకారము విధేయత కలిగి జీవించి, బాప్తీస్మము ద్వారా దేవునికి మరియు ప్రభువైన యేసుకు వారి జీవితాలను సంపూర్ణంగా అప్పగించుకొనిన యెడల వారు అంగీకరింపబడెదరు. ఆ తరువాత వారు క్రీస్తును ప్రభువుగా తమ హృదయాలలో తప్పక స్థాపించుకొనవలసివుంది. (1పేతురు 3:15) ఈ విధముగా దేవుని రాజ్యము క్రీస్తు యొక్క దినమునకు సిద్ధంగా ప్రత్యక్షపరచబడుతుంది.

## 11. సువార్త మరియు వాగ్దానములు

### 11.1 సువార్త అనగా నేమి?

(ఎ) "సువార్త" అనునది "గాస్పెల్" అను ఇంగ్లీషు ప్రాచీన పదమునుంచి కలిగినది ఈ "గాస్పెల్ "అనగా శుభవర్తమానము అను అర్థాన్ని ఇస్తుంది. అనగా ఇది దేవుని రాజ్యమును గూర్చి, మరియు మనము ఏ రీతిగా ఆ రాజ్యములో రక్షణ పొందగలమో తెలిపే శుభసందేశం. (లూకా 8:1: మార్కు 1:14; మత్తయి 4:17 మరియు మత్తయి 23; రోమా 1:16)

### 11.2 సువార్తను మొట్ట మొదట యేసు ప్రకటించియున్నాడా?

(ఎ) లేదు. సువార్త యేసుకు ముందు షుమారు 2000 సంవత్సరాల క్రితమే అబ్రాహామునకు ప్రకటింపబడింది. (గలతీ 3:8)

(బి) ఈ సువార్త "పితరులకు చేసిన వాగ్దానమై యున్నది" (అపో. 13:32)

### 11.3 దేవుడు అబ్రాహామునకు చేసిన వాగ్దానమేమి?

(ఎ) సువార్త యొక్క శుభవర్తమానమును ముందుగా అబ్రాహామునకు ప్రకటించెను. (గలతీ 3:8)

(బి) నిన్ను గొప్ప జనమునకు తండ్రిగా చేయుదును, నీలోనుండి జనములు వచ్చెదరు, నీలో నుండి రాజులును వచ్చెదరు. సమస్తవంశములు నీయందు ఆశీర్వదింపబడుదురు. ( ఆది. 12:2; 13:16; 17:4,6)

(సి) భూలోకములోని జనములన్నియు నీవలన నీసంతానమువలన ఆశీర్వదింపబడుదురు (

ఆది. 12:3, 22:17-18)

(డి) అంతే కాకుండా కానాను దేశమును, పునఃరుత్థానము తరువాత నిత్య స్వాస్థ్యముగా ఇచ్చెదనని అబ్రాహాముతో నిబంధన చేసియున్నాడు. ( ఆది 13:14-17, 15:7, 12, 17; 17:8; అపో. 7:5; మార్కు 12:26-27; హెబ్రీ 1:8-9, 30, 40)

(ఇ) మరియు అబ్రాహాము సంతానము (క్రీస్తు) ఆయొక్క కానాను భుమిని స్వాధీనపరచుకొని, ఆయన శత్రువులందరిమీద రాజుగా ఉండునని వాగ్దానము చేసియున్నాడు. ( ఆది. 12:7; 22:17; గలతీ 3:8, 16, 29)

(ఎఫ్) ఈ వాగ్దానములు అబ్రాహాము కుమారుడైన ఇస్సాకునకు మరియు ఆయన మనవడైన యాకోబునకు కూడా వర్తించును. ( ఆది. 26:2-4; 28:13-14)

## 11.4 రాజైన దావీదునకు దేవుడు చేసిన వాగ్దానమేమి?

(ఎ) అతనికి అసాధారణమైన సంతానమును కలుగజేస్తానని దేవుడు అతనికి తండ్రియై ఉండును అని తెలియజేసాడు. (2సమూయేలు 7:12-15; 1దినవృ. 17:11-12)

(బి) దేవుడు దావీదుతో చేసిన ఆ నిబంధన క్రీస్తు యేసునందు స్థాపించబడింది. (అపో. 2:30) దావీదు సింహాసనము నుంచి పరిపాలించబోవువాడు ఈయనే (కీర్తన 89:28; 34-36; 132:11)

(సి) అంతేకాకుండా క్రీస్తు నీతిమంతుల రక్షకుడైయున్నాడు. మరియు క్రీస్తు సీయోనులో మందిరమును స్థాపించును. (1దినవృ 17:10,12, 16; కీర్తన 132:2-3 మరియు యెషయా 2:2-3; 2సమూయేలు 23:3-5)

## 11.5 ఇంకనూ బైబిలు నందు దేవుడు చేసిన వాగ్దానములు ఏమైనా ఉన్నవా?

(ఎ) అవును. మొట్టమొదట హవ్వకు సర్పము యొక్క మడిమెమీద కొట్టు సంతానము అని చెయ్యబడిన వాగ్దానము క్రీస్తుకు సంబంధించినదిగా ఉన్నది. సర్పసంతానము అనగా పాపమునకు లొంగిన వారు. ( ఆది. 3:15; కీర్తన 91:13; లూకా 10:19)

(బి) అంతే కాకుండా భూమిని సంపూర్ణంగా ఇక ఎన్నటికిని నాశనం చెయ్యనని నోవహుతో దేవుని వాగ్దానం చేసియున్నాడు. ( ఆది. 8:21; 9:9-17)

(సి) ఫీనెహాసునకు చేసిన వాగ్దానము (సంఖ్యా 25:13)

(డి) యేసు కూడా తన శిష్యులతో వాగ్దానము చేసియున్నాడు. (మత్తయి 19:28) సిలువ మీద దొంగకు (లూకా 23:43) మరియు ఇతరులకు.

(ఇ) చివరగా ఆ యొక్క వాగ్దానములు మనకు కూడా వర్తించును (ఎఫెసి 3:6; హెబ్రి 10:36, 11:39-40; ప్రకటన 2:7)

## 12 పునఃరుత్థానము, తీర్పు మరియు నిత్యజీవము

### 12.1 పునఃరుత్థానము అనగా బైబిలు యొక్క అర్థమేమి?

(ఎ) యేసు క్రీస్తు ఏరీతిగా మరణమునుంచి తిరిగి లేచాడో అదేరీతిగా మరణించిన ప్రజలు తిరిగి జీవమును పొందుట (ప్రకటన 1:5; కొలస్సీ 1:18; అపొ. 26:23; 1కొరింథీ 15:20)

### 12.2 ఈ పునఃరుత్థానము ఎప్పుడు జరుగును?

(ఎ) యేసు ఈ భూమి మీదికి తిరిగి వచ్చినప్పుడు (1థెస్స 4:16; యోహాను 5:28-29; 1కొరింథీ 15:23)

### 12.3 సమాధులలో నుంచి లేచిన అందరికీ తీర్పు జరుగుతుందా?

(ఎ) అవును. మనమందరము క్రీస్తు ముందు ప్రత్యక్షపరచుకొనవలెను. ఆయన మనందరికి గొప్ప న్యాయవాది. నిత్యజీవమునకు ఎవరు అర్హులో ఎవరు కారో అప్పుడు ఆయన నిర్ణయించును. (రోమా 14:10; 2కొరింథీ 5:10; 1పేతురు 4:6; దానియేలు 12:2; ప్రకటన 20:11-15)

### 12.4 మరణించడానికి ముందు జీవించిన ప్రతొక్కరు పునఃరుత్థానము పొంది యేసు క్రీస్తు చేత తీర్పు పొందెదరా?

(ఎ) అది దేవుని చిత్తప్రకారము జరుగుతుంది. అయితే బైబిలు ఈ విధంగా తెలియజేస్తుంది. "సమాధులలో నిద్రించిన అనేకులు మేలుకొనెదరు" (దానియేలు 12:2) మరియు కొంతమంది "మేలుకొనరు" (యెషయా 26:14, 43:17) అనగా దేవుని సంకల్పము గురించి ఎప్పుడూ విననటువంటివారు తిరిగిలేవరు కానీ ఆ రీతిగానే మరణంతోనే నశిస్తారు. అయితే ఎవరైతే సువార్తమానమును విని దేవుని గురించి తెలిసికొని మరియు యేసు క్రీస్తు యొక్క మార్గంలో జీవించి ఉంటారో వారు మాత్రమే మేలుకొంటారు. (యోహాను 12:48; ద్వితి 18:19; మత్తయి 25:14-30; రోమా 2:12)

### 12.5 మరణము నుంచి తిరిగి లేవనటువంటి వారికి ఏం జరుగుతుంది?

(ఎ) వారు ఇక ఎన్నటికిని వారి సమాధుల్లోంచి తిరిగి లేవరు, అయితే ఎప్పటికీ మరణ స్థితిలోనే ఉంటారు. (కీర్తన 49:20; సామెతలు 21:16; యెషయా 26:14, 43:17)

### 12.6 యేసు క్రీస్తు రెండవ రాకడలో ఇంకా జీవించి ఉన్నటువంటివారికి ఏం జరుగుతుంది?

(ఎ) ఎవరైతే తీర్పునకు రావలసివుండునో వారందరు కూడా దూతలచేత సమకూర్చబడి క్రీస్తును

కలుసు కొంటారు. వీరు మరణం నుంచి లేచిన వారివలే క్రీస్తు దగ్గరకు కొనిపోబడతారు. దూతలు విశ్వాసులందరిని గాలి ద్వారా (మేఘములపైన) సమకూరుస్తారు. అయితే ఈ గాలి అనునదే చివరి స్థితి కాదుకానీ ఈ భూమి మీద తీర్పు జరిగిన తరువాత, రాజ్యము కూడా ఈ భూమి మీదనే స్థాపించబడును. (1కొరింథీ 15:51; 1థెస్స 4:16-17; మత్తయి 25:31-32)

## 12.7 తీర్పునందు ప్రభువైన యేసు చేత అంగీకరింపబడినవారికి ఏం జరుగుతుంది?

(ఎ) వారికి నిత్యజీవము అనుగ్రహించబడుతుంది. మరియు ఆ జీవితమును ఈ భూమి మీదే క్రీస్తు యొక్క రాజ్యంలోనే అనుభవిస్తారు. (దానియేలు 12:3; మత్తయి 25:20,21,34; దానియేలు 7:27; ప్రకటన 5:10; మత్తయి 5:5)

## 12.8 విశ్వాసంగల క్రైస్తవులు పరలోకమునకు వెళ్తారు అని బైబిలు వాగ్దానం చేసియున్నదా?

(ఎ) లేదు. ఇంతవరకు మనము నేర్చుకొన్నట్లు క్రీస్తునందున్న విశ్వాసులు ఈ భూమిమీదే నిత్య జీవములో నిరంతరము జీవిస్తారని బైబిలు వాగ్దానం చేస్తూవున్నది. అంతేకాకుండా యేసు తప్ప పరలోకమునకు వెళ్ళినవాడు ఎవ్వడూ లేడని బైబిలు స్పష్టపరుస్తూవుంది. (కీర్తన 115:16; అపో. 2:34; యోహాను 3:13)

**గమనిక:** అతి కొద్ది బైబిలు సారాంశములు, క్రైస్తవులకు పరలోకమందు నిత్యజీవము అనుగ్రహించబడినది అను విశ్వాసమునకు బలము చేకుర్చేవిగా ఉన్నవి. అయితే అవన్నీ కూడా బైబిలు యొక్క సంపూర్ణమైన బోధనలతో చూస్తే అసలైన సత్యమును అంగీకరించే విధంగా ఉన్నవి ఉదాహరణకు: "నాతండ్రి యొక్క నివాసము" యోహాను 14:2లో తెలిపినట్లుగా పరలోకమందు లేదు. అయితే యోహాను 2:16లో తెలిపినట్లుగా దేవుని నివాసము అనునది ఆయన యొక్క మందిరమైయున్నది. సమస్తమైన మందిరములన్నిటిలో కంటే ఆత్మీయ మందిరము గొప్పది. అంతే కాకుండా విశ్వాసులందరూ ఆ యొక్క ఆత్మీయ మందిరమునకు జీవముగల వారైయున్నారు. ఆ యొక్క మందిరము ఇంకనూ దేవుని కొరకు నిర్మింపబడుతూవున్నది. (1పేతురు 2:5) కనుక దేవుని నివాసము ఈ భూమి మీదనే యున్నది. అందుచేతనే ప్రభువైన యేసు ఈ విధంగా తెలియజేస్తున్నాడు. (తరువాత వచనంలో అనగా యోహాను 14:3) "నేనుండు స్థలములో మీరును ఉండులాగున మరల వచ్చి నా యొద్ద నుండుటకు మిమ్మును తీసికొనిపోవుదును" (సమకూర్చుకొందును)

## 12.9 ప్రభువైన యేసు తిరస్కరించిన వారి గతి ఏలాగుండును?

(ఎ) క్రీస్తు వారిని శపించుట వారు వింటారు. అంతే కాకుండా వారు వెలుపలికి త్రోలివేయబడుటయు, నీతిమంతులు క్రీస్తుయొక్క రాజ్యములోనికి వెళ్ళుటయు తమ సొంత నేత్రములతో దర్శిస్తారు. చివరికి వారు నిత్యమరణమనే శిక్షను పొందుతారు. ప్రకటన 2:11లోని ''రెండవ మరణము'' ఇదే. మరియు ప్రకటన 20:14లో వ్రాయబడినట్లుగా వారు ఇక ఎప్పటికిని మేల్కొనరు. (లూకా 13:28; మత్తయి 22:13; 25:46; కీర్తన 145:20)

## 12.10 కొన్ని సారాంశములలో క్రీస్తు చేతతిరస్కరించబడినవారు, అగ్ని గుండములో పడద్రోయబడుదురు అని ఎందుకు వ్రాయబడివున్నది?

(ఎ) ప్రకటన 20:14లోని అగ్నిగుండము అనినా రెండవ మరణము అనినా సమానమైన అర్థమును తెలియజేస్తున్నవి. సాధారణంగా మనుష్యులు దేనికీ పనికిరాని చెత్తను నశింపజేయుటకు అగ్నిని ఉపయోగిస్తారు. బైబిలు గ్రంథమందు దేవుడు తనకు లోబడని వారిని సంపూర్తిగా నశింపజేస్తానని తెలియజెప్పుటకు అగ్నిని సాదృశ్యంగా వాడి యున్నాడు. (కీర్తన 37:20; 68:2; మత్తయి 3:1; 2థెస్స 1:7-9)

(4వ భాగములో గెహెన్నాను గూర్చిన సారాంశమును చూడుము)

# 13 పరిశుద్ధాత్మ

## 13. 1 పరిశుద్ధాత్మ అనగా నేమి?

(ఎ) పై పదమునకు అసలైన అర్థము ఊపిరి, లేక గాలి. పరిశుద్ధాత్మ అనునది లేక ''దేవుని యొక్క ఆత్మ ''అనునది దేవుని యొక్క శక్తిని వివరిస్తుంది.

(బి) దేవుడు తన యొక్క ఆత్మచేత ప్రపంచమును నిర్మించాడు. ఆయన ఆత్మచేత దేవుడు యేసు జన్మించులాగున చేశాడు. ఆయన యొక్క ఆత్మ చేత ప్రవక్తలు మరియు అపొస్తలులు గ్రంథములను వ్రాయులాగున చేశాడు. ఆయన ఆత్మచేత దేవుడు సర్వము వ్యాపించియున్నాడు, మరియు మన యొక్క ఆలోచనలు, క్రియలు, మాటలు సమస్తమును తెలుసుకొనగలుగుతున్నాడు. ఆయన ఆత్మ చేతనే యేసు తిరిగి వచ్చినప్పుడు మృతులను సజీవంగా లేపగలుగుతాడు.

(సి) ఆత్మ - దేవుని శక్తియనునది ''పరిశుద్ధమైనది'' అని ఎప్పుడు పిలువబడినదంటే, ఎప్పుడైతే ఆయన శక్తి ఒక పరలోకసంబంధమైన ప్రత్యేకమైన పనికొరకు మరియు పరిశుద్ధ గ్రంథమును ఏర్పాటు చేయుటకొరకు మరియు పరిశుద్ధ ప్రజలను తయారుచేయుట కొరకు దేవుడు తనకు

తానుగా ఆ శక్తిని ఉపయోగించినప్పుడు అది "పరిశుద్ధాత్మ శక్తి" అని పిలువబడింది. (లూకా 1:35; 24:49; అపొ. 1:8; ఆది. 1:2; యోబు 33:4; కీర్తన 104:30; యిర్మీయా 32:17; 2పేతురు 1:21; కీర్తన 139:1-14; రోమా 8:11; అపొ. 7:51)

(డి) క్రొత్త నిబంధనంతటిలో కూడా 'ఆత్మ' అను పదము 'శరీరము మరియు ఆత్మ మధ్య యుద్ధము అను భావము తెలియజేయుటకు దృశ్యాంతరముగా ఉపయోగించబడినది. ఇవి కేవలము అనగా క్రీస్తు నందు నూతన పురుషుడు మరియు ఆదామునందు మొదటి మనుష్యుడు అని తెలియజెప్పుటకు ఉపయోగించిన వాక్యాలు మాత్రమే. (రోమా 8:5-7; ఎఫెసి 4:20-24)

## 13.2 పరిశుద్ధాత్మ వరములు అనగా ఏవి?

(ఎ) దేవుడు ఈ ఆత్మ వరములు అనువాటిని తన సేవకులకు ఒక ప్రత్యేకమైన శక్తులుగా ఇచ్చాడు. అపొస్తలుల తరువాత అనతికాలంలో కూడా ఈ ఆత్మ వరములను ఇచ్చియున్నాడు. ఈ శక్తులు అన్యభాషలలో మాట్లాడటానికి మరియు దేవుని యొక్క వాక్యములను వ్రాయడానికి మరియు ఇతర అద్భుత క్రియలను చేయడానికి ఇచ్చియున్నాడు. ఈ ఆత్మ వరములు అపొస్తలత్వము కొరకు, ప్రవచనముల కొరకు, స్వస్థత మరియు "భాషలతో మాట్లాడటానికి" (అనగా ఎంతమాత్రము అభ్యాసము లేకున్నను ఇతర భాషలతో మాట్లాడగలుగుట) ఈ వరములన్నియు ప్రారంభపు సంఘమును అణగద్రొక్కటానికి ప్రయత్నిస్తున్న కాలంలో ఎంతో బలమైన సాక్షాలుగా ఉపయోగపడ్డవి. ఈ వరములు సువార్తను నలుదిశల ప్రకటించడానికి రెండు విధాలుగా ఉపయోగపడ్డవి. మొదటిది మొట్టమొదటి క్రైస్తవ బోధకులు సువార్తను పెద్ద శబ్దంతోను మరియు శక్తివంతంగాను ఎన్నో భాషలలో ప్రకటించటానికి. రెండవదిగా వారి యొక్క వర్తమానము సత్యమైనదే అని సాక్షాలతో తెలియజెప్పుట కొరకు గొప్ప అద్భుతాలు చేయుట కొరకు. ఈ వరములు క్రొత్త నిబంధనను వ్రాయడానికి మరియు క్రైస్తవ సంఘము బలంగా విశ్వాసంలో స్థాపింపబడటానికి ఉపయోగపడెను. (అపొ. 2:1-17; యోవేలు 2:28-29; 1కొరింథీ 12:7-11; రోమా 15:18-19)

(బి) పాత నిబంధన కాలంలో మోషే, ఏలీయా, ఎలీషా మరియు ఇతర ప్రవక్తలు షుమారు ఇదే రకమైన శక్తులను ప్రదర్శించారు. అయితే ఈ శక్తులన్నీ తీసివేయబడు కాలము వస్తుందని పౌలు తెలియజేశాడు. ఇది మొదటి క్రైస్తవ సంఘము స్థాపింపబడిన తరువాత మరియు క్రొత్త నిబంధన వ్రాయబడిన తరువాత ఈ శక్తులన్నీ నిలిచిపోయాయి. అందుకనే ఈ రోజుల్లో ఆరకమైన అద్భుత కార్యములు ఏమీ చెయ్యలేక పోవుచున్నారు, కనుక ఆ పరిశుద్ధాత్మ వరములు నేటి దినాల్లో ఎవ్వరును కలిగిలేరు. ఎప్పుడైతే ప్రభువైన యేసు ఈ భూమి మీదికి తిరిగి వస్తాడో

దేవుని యొక్క సేవకులకు మరియొకసారి ఈ ఆత్మ వరములు ఇవ్వబడతాయి. (కీర్తనలు 105:26-27; 2రాజులు 2:9-15; 1కొరింథీ 13:8-11; హెబ్రీ 6:4-5)

## 13.3 నేటి దినాల్లో అద్భుత క్రియలు మరియు అన్యభాషల్లో మాట్లాడుట అను వాటికి సంబంధించిన ప్రజలతో మనము ఏ రీతిగా స్పందించాలి?

(ఎ) పాత నిబంధన కాలములోని ప్రజలకు ద్వితీయోపదేశ కాండము 13:3లో ఒక పరీక్ష పెట్టినట్లుగా చూస్తాము. పరీక్ష ద్వారా వారి అద్భుతములు సత్యమైనవి అయిననూ, కాకున్ననూ వారు దేవుని గూర్చి సత్యవాక్యములను పలికిననూ, పలకకపోయిననూ, మీరు దేవుని హృదయ పూర్వకంగా ప్రేమిస్తున్నారో లేదో తెలిసికొనుటకు దేవుడు అలాంటి వారిని ఏర్పాటు చేసుకొని పంపియున్నట్లుగా గమనించగలం (ద్వితి. 13:3)

(బి) పై ఆ రకమైన ప్రజల యొక్క బోధలను బైబిలు గ్రంథంతో పోల్చిచూస్తే, వారు అబద్ధబోధకులని దేవుని యొక్క శక్తితో పనిచేస్తున్నవారు కాదని స్పష్ట పడుతుంది. కొన్ని సమయాలలో వారు మోసగాళ్లు అని ఎత్తి చూపిస్తూ అదే సమయంలో తమ్మును తాము మోసగించుకొనుచున్నారు. వారు మోషే కాలంలోను ప్రభువైన యేసు మరియు అపొస్తలుల కాలంలో ఉన్న అబద్ధ ప్రవక్తలు మరియు కొన్ని అద్భుత క్రియలు చేయగలిగిన మెజీషియన్లు అనగా గారడీ విద్య గల వారివంటివారు. (నిర్గమ 7:11, 12, 22; లూకా 11:19; అపో. 8:9-11; మత్తయి 24:24)

(సి) వైద్యశాస్త్ర ప్రవీణులు వీటి మీద పరిశోధనలు చేసి 'స్వస్థత' అను దానికి సంబంధించినంత వరకు స్వస్థత నొందిన వారు అతి కొద్దిమంది అని అదీ కూడా తాత్కాలికంగా బాగుపడి తరువాత అదే అనారోగ్య స్థితినే కలిగున్నారని స్పష్టపరిచారు. అదే విధంగా వివిధ భాషలలో పాండిత్యంగలవారు అన్యభాషలకు సంబంధించిన రికార్డులను పరిశీలించి అవి అసలు బాషలే కాదని ఆ భాష మాట్లాడిన వారు వాని మాతృభాషను అటు, ఇటు త్రిప్పి వక్రీకరించి ఉపయోగించిన పదాలు మాత్రమే అని ధృవీకరించారు. ఒక వేళ ఇవన్నీ నిజమే అయితే, అపోస్తులుల పరిశుద్ధాత్మ వరములతో మరణమునుంచి సజీవముగా లేపినటువంటి అద్భుతములు ఈ రోజుల్లో ఒక్కటైననూ లేవే?

## 13.4 దేవుని యొక్క పరిశుద్ధాత్మ నేడు పనిచేస్తూవున్నదా?

(ఎ) అవును. దేవుని ఆత్మ ఎల్లప్పుడు పనిచేస్తూనే ఉంటుంది. (కీర్తన 139:7-10) పురుషులు మరియు స్త్రీలు విమోచనము (రక్షణ) కొరకు ఇది ఆయన వాక్యమైన బైబిలు గ్రంథము ద్వారా ఎంతో శక్తివంతంగా పనిచేస్తూవున్నది. అదే ఆత్మయు, మరియు జీవమునైయున్నది. (యోహాను 6:63). ఎప్పుడైతే విశ్వాసి యొక్క హృదయంలో దేవుని యొక్క వాక్యము ఆ వ్యక్తి యొక్క

విశ్వాసంతో ముడి పడుతుందో అప్పుడు అది అక్షయ బీజముగా నీటి బాప్తిస్మమనెడి నూతన జన్మ ద్వారా దేవుని ఆశీర్వాదాలను పొందుటకు ముందుకు నడిపిస్తుంది.
(బి) దీని ద్వారా మనము ఆత్మానుసారమైన నూతన జీవితములోనికి ప్రవేశిస్తాము. ఆ తరువాత యేసు క్రీస్తు ద్వారా మనయొక్క ప్రార్థనలతో దేవుని యొక్క సహవాసమును పొంది దేవుని ఆజ్ఞలను అనుసరించడాని, ఆయనకు విధేయత కలిగి జీవించడానికి దిన దినము ఆత్మీయ బలాన్ని పొందగలుగుతాము. (హెబ్రీ 2:18; 4:16; రోమా 8:26-28) దేవుడు మనలను ఎంతమాత్రము విడువను, ఎడబాయను అని వాగ్దానం చేసియున్నాడు. (హెబ్రీ 13:5-6)

# 14. దూతలు

## 14.1 దూతలు అనగా నేమి?

(ఎ) దూతలు అనగా దేవుని యొక్క వర్తమానమును లేక సందేశమును అందించే అక్షయమైన వారు. ఈ దూతలు, అబ్రాహాము, ఇస్సాకు, యాకోబు అనువారికి అన్ని విషయములలో తోడుగా ఉండినారు. సొదొమ మీద దేవుని తీర్పును గురించి లోతును హెచ్చరించారు. ఒక దూత దేవుని ధర్మశాస్త్రాన్ని మోషేకు ఇచ్చియున్నాడు. ఈ దూతలు ప్రభువైన యేసు యొక్క జననము గురించి కాపరులకు ప్రకటించారు. కంటికి ఎంతమాత్రము కనిపించని ఈ దూతలు ప్రస్తుత దేవుని సేవకుల సంరక్షణ చూస్తూవున్నారు. మరియు ప్రభువైన యేసు తీర్పు తీర్చడానికి ఈ భూమి మీదికి తిరిగి వచ్చినప్పుడు ఆయనకు సహాయకరంగా ఉంటూ పరిచర్య చేస్తారు. (లూకా 20:36; కీర్తన 103:20; అపో. 7:38; ఆది. 19:1; లూకా 2:9; కీర్తన 34:7; మత్తయి 18:10; లూకా 22:43; మత్తయి 24:31; 2థెస్స 1:6-10)

# 15. పాపము, సాతాను మరియు దయ్యము

## 15.1 పాపము అనగా నేమి?

(ఎ) మనము దేవుని యొక్క ధర్మశాస్త్రమునకు ( ఆజ్ఞకు) అవిధేయత చూపించినప్పుడు పాపము చేసిన వారమౌతాము (1యోహాను 3:4)

## 15.2 పాపమునకు మనల్ని ఎవరు ప్రేరేపిస్తారు లేదా శోధిస్తారు ?

(ఎ) పాపము యొక్క శోధనలు మన సొంత మనస్సులోనుంచి మరియు మన శరీరముల నుండి ఉద్భవిస్తాయి. మనము మనయొక్క సొంత సహజమైన మానవ స్థితులను బట్టి శోధింపబడతాము. దీనినే అపోస్తలుడైన పౌలు తన శరీరమందున్న "పాప నియమము" అని సంబోధించాడు. కొన్ని సమయాలలో ఇతరులు, పాప కోరికలకు మన యొక్క సొంత నైతిక

స్థితులను అప్పగించుకొనడానికి పురికొల్పుతారు. (యాకోబు 1:14-15; మార్కు 7:21-23; యిర్మియా 17:9; రోమా 7:18-25; రోమా 5:12; సామెతలు 1:10)

## 15.3 అపవాది (Devil) అనగా నేమి?

(ఎ) అపవాది అనునది మానవ సహజసిద్ధమైన నైతిక స్థితి యొక్క దుష్టత్వమునకు ఉపమాన రూపమైనది. ఎంత మాత్రము మార్పుచెందని మానవ స్వభావము దేవుని సంతోషపెట్టదు. ఈ తత్వమునే 'అపవాది' (Devil) అని ఆయన మనకు తెలియజేశాడు. దుష్టులైన మనుష్యులు కూడా కొన్ని సార్లు అపవాది (Devils) అని పిలువబడినారు. (యోహాను 6:70; 8:44; 1యోహాను 3:8; ప్రకటన 2:10)

## 15.4 దుష్టకోరికలకు మరియు పాపముతో కూడిన జీవితము జీవించడానికి మన యొక్క భౌతికస్థితిని అప్పగించుకొనినట్లైతే ఆ తరువాత దానికి ఏం జరుగుతుంది?

(ఎ) మనము మరణిస్తాము. అందుకనే బైబిలు "మరణము యొక్క బలముగల" అపవాది (పాపము) అని సంబోధిస్తుంది (రోమా 6:23; హెబ్రీ 2:14)

## 15.5 ప్రభువైన యేసు ఈ అపవాదిని ఏం చేశాడు?

(ఎ) ప్రభువైన యేసు, ఆయన మరణించుట ద్వారా ఈ అపవాదిని (పాపమును) సంపూర్తిగా నశింపజేసినట్లుగా బైబిలు బోధిస్తూవుంది. కనుక అపవాది అనునది మరణములేనటువంటి, మరియు ఈ రోజు కూడా జీవముతో ఉండే దుష్టశక్తుల అధిపతి అనేది సత్యదూరమైన విషయమని స్పష్టపరుస్తూవుంది.

(బి) మన ప్రభువు మనవలెనే భౌతికపరమైన స్థితిని కలిగివుండేవాడు. మరియు మనవలెనే ఆయన పాపమునకు ప్రేరేపింపబడినాడు. అనగా ప్రభువైన యేసు 'అపవాది' ('The Devil')కి విరుద్ధంగా ( ఆయన సొంత ప్రకృతిపరమైన కోరికలు) మనవలెనే పోరాడి యున్నాడు. అయితే మనవలే కాకుండా ప్రతి విషయంలోను ఆయన అపవాది సంబంధమైన కోరికలను జయించాడు; ఆయన ఎప్పుడు కూడా శోధనలకు లొంగిపోలేదు కనుక అపవాది అనునది ఆయన విషయంలో నశింపజేయబడింది. యేసు క్రీస్తు మరణంనుండి సజీవంగా లేచిన తరువాత ఆయన అక్షయమైన శరీరమును ధరించుకొని, ఇక ఎంతమాత్రము కూడా శోధనలకు లేక పాప ప్రేరేపణలకు గురికాలేదు. ఆయన విషయంలో భౌతిక పరమైన తత్వము "అపవాది"ని ఆయన నశింపజేస్తాడు మరియు ఆయన యొక్క పూర్వమందున్న భౌతికతత్వము పూర్తిగా మరణమునకు లోనైనది. (హెబ్రీ 2:14; 4:15; రోమా 6:6-10; 1యోహాను 3:8)

## 15.6 "సాతాను" అనగా అర్థము ఏమి?

(ఎ) ఇది హెబ్రీ పదము, దీని అర్థము విరోధము ("The enemy") (పాత నిబంధన హెబ్రీలో వ్రాయబడియున్నది). కొన్నిసార్లు ఇది, "విరోధి" లేక "ఎదురునిల్చువాడు" అని తర్జుమా చేయబడినది. కొన్నిసార్లు ఇది ఒక నామకరణంగా వాడబడినది. పేతురు ప్రభువైన యేసుకు అభ్యంతరము కలుగజేసినప్పుడు, యేసు అతనిని "సాతానా! నా వెనుకకు పొమ్ము" అని సంబోధించాడు. మానవ భౌతికపరమైన లక్షణము దేవునికి ప్రధానమైన శత్రువు. (మనకు కూడా!) కనుక క్రొత్త నిబంధనలో దీనిని "సాతాను" అని చాలా సందర్భములో వాడబడింది. కొన్ని వచనాలలో దుష్టులైన మనుష్యులు కూడా "సాతాను" అని పిలువబడ్డారు. (అపో. 5:34 1థెస్స 2:18; మత్తయి 16:23; 1తిమోతి 1:20)

**గమనిక:** బైబిలు నందున్న కొన్ని సారాంశములను మరణము లేని మరియు అతీతమైన శక్తిగల దయ్యము లేక అపవాది ఉంది అని బోధించడానికి చాలా మంది ఉపయోగిస్తున్నారు. అయితే ఇలాంటి ప్రతి భావము బైబిలును అజాగ్రత్తగా చదవడం వలన కలిగినది మాత్రమే. ఉదాహరణకు, యెషయా 14:12లోని "లూసిఫర్"(Lucifer) అనునది పడద్రోయబడిన దుష్టపు దూత కాదు. అయితే ఎంతో దుష్టుడు, కఠినుడు, మరియు గర్వముగల మనుష్యుడైన బబులోను యొక్క రాజును గూర్చి తెలిపినది మాత్రమే. యెషయా 14:4వ వచనం నుండి అధ్యాయమంతటిని చదవండి. అదే విధంగా యెహెజ్కేలు 28:14లో వ్రాయబడివున్న "అభిషేకమునొందిన కెరూబు" అనునది ఒక అపవాది లేక దుష్టపు దూత కాదుకానీ, అది 12వ వచనంలో తెలిపినట్లు తూరు రాజును గూర్చి అనగా ఒక మనుష్యుని గూర్చి ఉపయోగించబడినది.

# 16. దయ్యములు మరియు అపవిత్రాత్మలు

## 16.1 దయ్యములు మరియు అపవిత్రాత్మలు అనగా నేమి?

(ఎ) బైబిలు నందు రోగములు - ముఖ్యంగా మానసిక రోగములు - "అపవాది" (Devils) లేక దయ్యములు లేక (Demons) "దుష్ట ఆత్మలు" (ప్రేతాత్మలు) లేక "అపవిత్రాత్మలు" అని పిలువబడినాయి. ప్రజలు వారియొక్క రోగముల నుంచి స్వస్థతపొందినప్పుడు - "అపవిత్రాత్మ" అనునది వెళ్ళగొట్టబడెను లేక త్రోసివేయబడెను, లేక విడిచి వెళ్ళెను అని వ్రాయబడివున్నది. కొన్ని సందర్భములలో ఈ "అపవిత్రాత్మ" అనునది "దుష్టత్వము" అను అర్థమును కూడా ఇస్తుంది. (1సమూయేలు 16:14; మత్తయి 8:16-17; 12:22)

**16.2 చాలా మంది ప్రజలు "ప్రేతాత్మలు" అనునవి కంటికి కనిపించని జీవముగల శక్తులు అని నమ్ముచున్నారు. అయితే క్రైస్తవుడు నమ్మవచ్చునా?**

(ఎ) లేదు. కొన్ని సంఘములు మతేతరమైన ఈ నమ్మకాలను బోధిస్తూవున్నారు. అయితే ఇది ఎంతమాత్రము నిజము కాదు. బైబిలు దీనిని బోధించుటలేదు. బైబిలు, దేవుడు తన యొక్క సృష్టికి తాను మాత్రమే అధిపతియై యున్నాడని బోధిస్తూవున్నది. దేవుడు, ఆయన కుమారుడైన యేసు క్రీస్తు, మరియు ఆయన యొక్క దూతలు తప్ప కంటికి కనిపించని జీవముగలవేవియు లేవు. దూతలు దేవుని యొక్క చిత్తమును ఖచ్చితంగా నెరవేరుస్తున్నవి కనుక వారు పాపము చెయ్యరు, మరియు మరణించరు. మనము ఇంతకు ముందుగా చూసినట్లు అపవాది, సాతాను, దయ్యము, అపవిత్రాత్మలు, ప్రేతాత్మలు అనునవి బైబిలునందు ఉపమాన రీతిగా ఉపయోగించబడిన పదాలు మాత్రమే. అవి మనుష్యుల పాపనైజమును, రోగములను, మరియు సంపూర్ణమైన మన పాప స్థితిని తెలియజేస్తున్నవి. (యెషయా 45:5-7; యిర్మియా 10:5; ఆమోసు 3:6; మత్తయి 6:10)

## 17. నిత్యజీవమునకు మార్గము.

**17.1 నేను క్రీస్తు యొక్క రాజ్యంలో నిత్యము జీవించవలెనన్న నేను చేయవలసినదేమి?**

(ఎ) నీ యొక్క పూర్ణహృదయముతో బైబిలు యొక్క బోధనలయందు విశ్వాసముంచవలెను. ఇది బైబిలును అవిశ్రాంతంగా పఠించడము వలన మాత్రమే సాధ్యపడుతుంది. కనుక అనుదినము బైబిలును పఠించుము (2తిమోతి 3:14-17; కీర్తన 119:147-148)

(బి) తప్పక "పశ్చాత్తాప" పడవలసివుంది అనగా నీవు పాపివి అని నిజముగా క్షమాపణ నొందవలసివుంది. నీ యొక్క పాపములు మన్నించబడవలెనంటే యేసు క్రీస్తు ద్వారా నీకు దేవుడు అవసరమైయున్నాడు. మరియు భవిష్యత్తులో దేవుని చిత్తానుసారమైన మంచి జీవితమును జీవిస్తానని దేవునితో వాగ్దానము చేయవలసివుంది. (అపో. 3:19)

(సి) నీవు తప్పక బాప్తీస్మము నొందవలసివుంది (అపో. 2:38-42)

(డి) నీ యొక్క జీవితకాలమంతయు ప్రభువైన యేసు క్రీస్తు యొక్క ఆజ్ఞలను అనుసరించడానికి ప్రయత్నించుటకు ఉపయోగించవలసివుంది. (రోమా 2:7)

## 18. బాప్తిస్మము

### 18.1 బాప్తిస్మము అనగానేమి?

(ఎ) బాప్తిస్మము అనగా ఒక వ్యక్తి పూర్తిగా నీటిలో ముంచబడుట (మత్తయి 3:13-17; మార్కు 1:9-10; యోహాను 3:23; అపో. 8:36-39)

### 18.2 బాప్తిస్మము యొక్క అర్థము ఏమి?

(ఎ) ఇది యేసు క్రీస్తు పాతిపెట్టబడి తిరిగి లేచిన విధానాన్ని గుర్తుచేస్తుంది. మరియు ఆయన మరణ పునఃరుత్థానము చేత మనము కూడా రక్షింపబడగలము అని తెలియజేస్తుంది. (రోమా 6:3-4)

(బి) మరియు మనము పాపులము కనుక నూతన జీవితమును ప్రారంభించడానికి మన భౌతిక స్థితి మరణించవలెనన్న విషయాన్ని గుర్తుచేస్తుంది. (మనము నీటిలో అలాగే ఉంచబడినట్లైతే తప్పక మరణిస్తాము!) (రోమా 6:5-7)

(సి) దేవుడు దయాళుడు కనుక మరణము నుండి పునరుత్థానము చేత రక్షించవలెనన్న ఆశకలిగియున్నాడని గుర్తుచేస్తుంది. కనుక బాప్తిస్మమనునది "మరణమునకు" సాదృశ్యం - నీటిలో "పాతిపెట్టబడుట" - మరియు "పునఃరుత్థానము"నకు సాదృశ్యము. క్రియా రూపము ధరించిన ఉపమానము. (కొలస్సీ 2:12-13)

(డి) ఇది నీరు ఏరీతిగా మలినాన్ని శుభ్రంచేస్తుందో ఆయనకు విధేయత చూపించే వారి విషయంలో వారి పాపములను దేవుడు ఆరీతిగానే తీసివేస్తాడు అన్న విషయాన్ని గుర్తుచేస్తుంది. మనము ఒక్కసారి బాప్తిస్మమును పొందితే అంతకుముందున్న మనయొక్క పాపములన్నిటిని దేవుడు మన్నిస్తాడు. అప్పటినుంచి మనము నూతనంగా యేసు క్రీస్తు యొక్క శిష్యులుగా చేయబడతాము. (1పేతురు 3:21; అపో. 22:16)

(ఇ) ఇది మనము దేవుని యొక్క పిల్లలగుటకు మరియు యేసు క్రీస్తు ద్వారా నిత్య నిబంధనను బట్టి అబ్రాహాము యొక్క సంతానమగుటకు సూచనయై యున్నది. (గలతీ 3:26-29)

### 18.3 మనము తప్పక బాప్తిస్మము పొందవలెనా?

(ఎ) అవును. ప్రభువైన యేసు బాప్తిస్మము పొందాడు, పౌలు బాప్తిస్మము పొందాడు. ప్రభువైన యేసు ఆజ్ఞాపించినట్లుగా ప్రారంభపు క్రైస్తవులు బాప్తిస్మము పొందారు. బాప్తిస్మమనునది విధేయతకు సూచన. దేవుడు బాప్తిస్మము పొందవలెనని ఆజ్ఞాపిస్తున్నాడు కనుక మనము తప్పక బాప్తిస్మము పొందవలెను. (మత్తయి 3:13-17; అపో. 2:37-41; 22:13-16; గలతీ 3:27-29; 1పేతురు 3:21)

**18.4 మనము సువార్తను సంపూర్ణముగా గ్రహించకమునుపే బాప్తిస్మము పొందవచ్చా?**

(ఎ) లేదు. ముందుగా సత్యసువార్తను గురించి అర్థం చేసుకోవాలి, అప్పుడు విశ్వసించాలి, ఆ తరువాత సాధ్యమైనంత త్వరలో బాప్తిస్మము పొందాలి (మార్కు 16:16; అపో. 8:12)

**18.5 చిన్న పిల్లలు (Babies) బాప్తిస్మము పొందినట్లు బైబిలు నందు ఎచ్చటైనను వ్రాయబడియున్నదా?**

(ఎ) లేదు. చిన్నపిల్లలు (Babies) ఏ విషయాన్నైనా విశ్వసించడానికి సమర్థులు కారు. అందువలన వారు బాప్తిస్మము పొందలేరు. (అపో. 8:12లో వారు "విశ్వసించినప్పుడు" మరియు "స్త్రీలు మరియు పురుషులు" అను పదాలను చూడుము)

**18.6 వ్యక్తి మీద నీటిని చిలకరించడం కానీ లేక నీటిని క్రుమ్మరించడం నిజమైన బాప్తిస్మమనబడుతుందా?**

(ఎ) లేదు. ప్రభువైన యేసు మరియు ఆయన శిష్యులు నీటిలోనికి పూర్తిగా ముంచబడియున్నారు. కనుక మనము కూడా దీనినే అనుసరించాలి (మత్తయి 3:16; అపో 8:38-39)

## 19. క్రైస్తవ జీవితము

**19.1 సహవాసమును మరియు రొట్టె విరుచుటను మనము ఆచరించవలెనా?**

(ఎ) అవును. బైబిలునందు ఈ సహవాసమును సరళంగా 'రొట్టె విరుచుట' (అపో.2:42) అని పిలువబడింది. ప్రభువైన యేసు ఆయన తిరిగి వచ్చువరకు ఆయన బలియాగమును మనం చేసుకొనులాగున ఎడతెగక ఒకరినొకరు రొట్టె విరుచుటయందును ద్రాక్షారసము పానము చేయుట యందును సహవాసము కలగియుండుడని ఆజ్ఞాపించియున్నాడు. రొట్టె, ఆయన శరీరమునకు, ద్రాక్షారసము ఆయన రక్తమునకు సాదృశ్యంగా ఉన్నవి. (1కొరింథీ 11:26; యోహాను 6:53-56)

(బి) మనము ఎప్పుడైతే బాప్తిస్మమ పొందెదమో అది నూతన జన్మ. క్రొత్తగా జన్మించిన పసిబిడ్డకు (New Born Baby) వివిధ సమయాల్లో ఆహారమివ్వవలసి ఉంటుంది. అదే విధంగా రొట్టె విరుచుట అనునది మనకు ఆత్మీయ (బలాన్ని) ఆహారాన్ని అనుగ్రహించే దానికి సాదృశ్యంగా ఉంది

(సి) బాప్తిస్మమునందు మనయొక్క పాత పాపములన్నీ మన్నించబడినను, మనలోని బలహీనమైన నైతిక నైజము మనల్ని పాపమునకు దూరంగా ఉంచలేదు. రొట్టె విరుచు కార్యక్రమము ద్వారా మనల్ని మరియొకసారి క్రీస్తు యొక్క బలియాగానికి దగ్గరగా చేర్చి మనయొక్క తప్పిదములకు లేక పాపములకు తిరిగి మన్నించబడులాగున చేస్తుంది.

(డి) రొట్టె విరుచుట ద్వారా మనయొక్క బాప్తీస్మ సమయమున మనము తీసుకున్న నిర్ణయాలను లేక ఆ సమయమున మనము చేసిన ప్రతిజ్ఞలను మనకు జ్ఞాపకం చేస్తుంది ఇది మనయొక్క సమస్తమైన ఆత్మీయ విషయాలను తిరిగి మనం జ్ఞాపకంచేసుకొనడానికి తగిన సమయం. అంతే కాకుండా యేసు త్వరలో తిరిగి రాబోవుచున్న విషయాన్ని మనకు గుర్తుచేస్తుంది.

(ఇ) మన యొక్క సహ- సహోదరులతో సహవాసాన్ని బలపరుస్తుంది కూడా. (1కొరింథీ 11:23-29; మత్తయి 26:26-28; 1కొరింథీ 10:16-17; అపో. 2:42, 46)

## 19.2 మనము ఏదైనా ప్రత్యేకమైన దినమున దీనిని ఆచరించవలెనా?

(ఎ) లేదు. రొట్టె విరుచుట ఒక దినమున సాయంకాల సమయమున ఆచరించినట్లువున్నది. యేసు తప్పక దీనిని ఆచరించమని చెప్పియున్నాడు. అయితే ఎక్కడ, ఎప్పుడు, అనేది ఆయన చెప్పలేదు. ప్రారంభపు శిష్యులు సాధారణంగా వారపు మొదటి దినమున - ఆదివారమున ఆచరించినట్లుగా ఉన్నది. ప్రస్తుత దినాల్లో అనేకమందికి ఆదివారము చాలా అనుకూలమైన దినముగా ఉన్నది. (అపో. 20:7; 1కొరింథీ 11:25-26) అయితే కొన్ని దేశాలలో (నేపాల్ లాంటి దేశాల్లో శనివారము సెలవుదినము) ఇతర దినాల్లో అనుకూలంగా ఉంటున్నది.

## 19.3 విశ్వాసి, ఎవరితోనైనా రొట్టె విరుచవచ్చునా?

(ఎ) లేదు. రొట్టె విరుచుట అనునది బాప్తీస్మమువలె క్రీస్తు యొక్క మరణమును గుర్తుచేస్తుంది. (1కొరింథీ 11:26) ఆ తరువాత వచనాల్లో పౌలు "మనము ఒక్క ఆత్మ ద్వారా ఒక్క దేహములోనికి బాప్తీస్మం పొందియున్నాము" అని బోధిస్తున్నాడు (1కొరింథీ 12:13) కనుక ఇది క్రీస్తు యొక్క త్యాగాన్ని లేక మరణాన్ని అర్థంచేసుకున్న దానిమీద ఆధారపడివున్నట్లుగా స్పష్టపరుస్తుంది. మరియు ఒక్కదేహము (శరీరము) లోనికి బాప్తీస్మంపొందిన వారుమాత్రమే కలిసి చేయవలసిన కార్యంగా అర్థమౌతుంది. కనుక ఒక్క దేహములో (క్రీస్తు శరీరము) అతుకబడిన వారితో మాత్రమే రొట్టెను పంచుకొనగలము.

## 19.4 విశ్వాసులు చేపట్టవలసిన ఇతర కార్యములు ఏవి?

(ఎ) ప్రారంభపు సంఘము సువార్తను ప్రకటించుటకు కూటములు ఏర్పరచినట్లు (Meeting for preaching the Gospel) మరియు ఒకరినొకరు బైబిలును పఠించడానికి కూడుకున్నట్లు

క్రొత్త నిబంధన గ్రంథము తెలియజేస్తూవున్నది. (అపో. 2:42; 5:42; 8:25; 17:17; 18:11; 19:8-9; 20:7)

## 19.5 సబ్బాతును మనము ఆచరించవలెనా?

(ఎ) లేదు. ఈ ఆజ్ఞ పరిశుద్ధ దినమును (శనివారము) గూర్చిన పది ఆజ్ఞలలో నాలుగవది. మిగిలిన తొమ్మిది ఆజ్ఞలు క్రొత్తనిబంధనలో పదే, పదే చెప్పబడియున్నవి. కనుక క్రైస్తవులు వాటిని తప్పక ఆచరించవలెను. అయితే ప్రభువైన యేసు, కానీ ఆయన శిష్యులు, కానీ సబ్బాతును ఆచరించమని ఎప్పుటకూడా చెప్పలేదు. యేసు మరణించిన తరువాత మోషే ధర్మశాస్త్రము పూర్తిగా నెరవేర్చబడి, కొట్టివేయబడినది (నిర్గమా 20:10; గలతీ 5:14; రోమా 14:5; 2కొరింథీ 3:3-11; కొలస్సి 2:14)

## 19.6 క్రైస్తవులైనవారు, అతడు లేక ఆమె, వారియొక్క బైబిలును ఎన్నిమారులు చదవాలి?

(ఎ) సాధ్యమైతే ప్రతిదినము బైబిలును పఠించాలి. రాజైన దావీదు గ్రంథమును, ప్రతి ఉదయం, సాయంకాలములలోను పఠించాడు. (కీర్తన 119:147-148) ఒకవేళ ఎవరైనా చదవలేక పోయినయెడల (నిరక్ష్యరాశులు) వారికొరకు చదివి వినిపించమని వారి పిల్లలను ప్రోత్సహించాలి. లేక చదవగలిగిన ఏ సహోదరుని యింటికైననూ వెళ్ళి చదివించుకోవాలి, ఆ ప్రకారంగా ప్రతిదినము బైబిలును పఠించిన వారౌతారు. (అపో. 17:11)

## 19.7 క్రైస్తవుడు ఏ రకమైన జీవన విధానాన్ని కలిగివుండాలి?

(ఎ) క్రైస్తవుడు సత్యవంతుడై ఉండాలి. నీతి,నిశ్చలమైన మనస్సు, శాంతి, కనికరము, దయాళుత్వము మొదలైన లక్షణములు ప్రధానంగా కలిగి ఉండాలి. (రోమా 12:1-21; గలతీ 5:22-23; ఎఫెస్సి 4:20-32; 5:1-5; 6:1-9; కొలస్సీ 3:12-18)

(బి) నిర్మలమైన, స్వచ్ఛమైన, పరిశుద్ధమైన జీవితమును జీవించాలి (1తిమోతి 2:22; గలతీ 5:19-21; 1కొరింథీ 6:9-11)

(సి) అధిక మధ్యపానాసక్తుడై ఉండకూడదు

(1తిమోతి 3:3, 3:8, 5:23; ఎఫెసీ 5:18; ; రోమా 14:20-21)

(డి) దృఢమైన విశ్వాసము కలిగివుండి, కష్టపడి పనిచేయగలగాలి ( 1థెస్స 4:11-12; 1తిమోతి 5:8,13, అపో. 20:33-35; 1కొరింథీ 9:18)

(ఇ) క్రైస్తవుడు తన నాలుకను (నోటిని) అదుపులో ఉంచుకొనగలగాలి (మత్తయి 18:15; ఎఫెస్సి 5:14; యాకోబు 3:3-12)

## 19.8 విశ్వాసము అనగా బైబిలు యొక్క అంతరార్థము ఏమి?

(ఎ) విశ్వాసము అనగా దేవుని యొక్క వాగ్దానముల యందు విశ్వాసము లేక, నమ్మకము కలిగియుండుట. ఉదాహరణకు, దేవుడు సమస్త భూమిని జలప్రళయముచేత నశింపచేస్తాడని నోవాహు నమ్మియున్నాడు; అతను తాను నమ్మినదానిని (విశ్వసించిన దానిని) ఓడను నిర్మించుకొనుట ద్వారా తెలియపరిచాడు. విశ్వాసములేని మనుష్యుడు ఎవడనిన దేవుని యందు నమ్మకము లేనటువంటివాడే; వాడు, దేవుడు తాను చేసిన వాగ్దానములను నెరవేరుస్తాడు అని నమ్మడు. అటువంటి మనుష్యుడు తన హృదయములో దేవుని అబద్ధికునిగా చేస్తాడు - అనగా వాగ్దానములు చేసినవారు తప్పక నెరవేరుస్తారు అని, విశ్వాసము లేని వాడు నమ్మడు.

(బి) విశ్వాసమనునది క్రైస్తవ జీవితములో ఎంతో ప్రధానమైన మరియు ప్రాముఖ్యమైన విషయం, క్రీస్తు ద్వారా మనపాపములన్నియు శుద్ధిచేయబడతాయి అని మనము నమ్మినయెడల, మన యొక్క విశ్వాసమును బాప్తీస్మము పొందుట ద్వారా అగుపరచాలి. మరియు దేవుడు ఈ భూమి యొక్క సమస్తమైన మాలిన్యమును తీసివేయడానికి, మరియు ఈ భుమిని తన యొక్క మహిమచేత నింపబడానికి తన కుమారున్ని త్వరలో ఈ భూమి మీదికి పంపిస్తాడని విశ్వసించిన యెడల, మనయొక్క నమ్మకాన్ని మన హృదయాలను సిద్ధపరచుకొనడంలోను, ఆ దినం కోసం ప్రార్థించుట ద్వారాను వ్యక్తపరచాలి. ఆయన రెండవ రాకడ కొరకు ఎడతెగక ప్రార్థించుట ద్వారా మనయొక్క విశ్వాసాన్ని ప్రకటించాలి. విశ్వసాన్ని ప్రదర్శించక క్రైస్తవునిగా జీవించడం అసాధ్యమైన విషయం (హెబ్రీ 11:6-7; యాకోబు 2:21-26; గలతీ 3:6-9; 1యోహాను 5:10; ఎఫెస్సి 2:8)

## 19.9 క్రైస్తవుడు అనుదినము ప్రార్థించవలెనా?

(ఎ) అవును. దేవుడు మనము ఆయనను ఎడతెగక ప్రార్థించవలెనని ఆశిస్తున్నాడు. మనుష్యులు మందహృదయులై ఉండక, ఎల్లప్పుడు దేవుని ప్రార్థిస్తూ ఉండవలెనని యేసు ఒక ఉపమానం కూడా చెప్పియున్నాడు. క్రైస్తవులు దేవుని ప్రార్థించక పోయినట్లైతే అతి త్వరగా ఆయనతో సహవాసాన్ని కోల్పోతారు. ప్రభువైన యేసు కొన్ని సార్లు ఎన్నో రాత్రులను పూర్తిగా ప్రార్థనలతో గడిపాడు. ప్రార్థనలు మనయొక్క జీవితాలలో కూడా ఎంతో ప్రధానమైనవి.

యేసు క్రీస్తు అను మన ప్రధానయాజకుడు, దేవుని సన్నిధిలో ఉన్నాడు, కనుక మనము మన యొక్క ప్రార్థనలను క్రీస్తు ద్వారా దేవునికి సమర్పించుకోవాలి. (లూకా 18:1; మత్తయి 6:5-13; లూకా 6:12; యాకోబు 5:16; హెబ్రీ 10:19-22; రోమా 12:12; అపో.2:42; ప్రకటన 5:8)

## 19.10 క్రైస్తవుడు దుష్టులైన మనుష్యులతో పోరాడవలెనా?

(ఎ) లేదు. ఎప్పటికీ కూడదు. ప్రభువైన యేసు దుష్టులైన మనుష్యులతో ముట్టడివేయబడి

విసరికి వారిచేతనే చంపబడ్డాడు. అయితే ఆయన వారికెంతమాత్రము హాని చేయలేదు. అదే విధంగా మనము కూడా ఇతరులకు ఎంతమాత్రము హాని తలపెట్టరాదు. మనలను మనము అపాయములనుండి కాపాడుకొనుటలో కూడ హాని తలపెట్టరాదు. (లూకా 9:54-56; మత్తయి 26:51-52; 10:16; 5:38-48; రోమా 12:18-21; 2తిమోతి 2:24)

## 19.11 క్రైస్తవులు, పురుషుడు లేక స్త్రీ, వారి దేశము యొక్క న్యాయ విధులు, లేక రాజ్యాంగము విషయములో వారి యొక్క వైఖరి లేక తీర్పు ఏలాగుండవలెను?

(ఎ) క్రైస్తవుడు ఎల్లప్పుడు తన జాతీయ న్యాయ విధులకు విధేయత కలిగి తప్పక గౌరవించాలి. ఎందుకనగా "అధికారములు అన్నవి దేవుని చేతనే ఏర్పాటు చేయబడియున్నవి" (రోమా 13:1-5) క్రైస్తవుడు, మంచి పౌరుడుగా, రాజ్యాంగమునకు బద్ధుడుగా, చట్టపరమైన పన్నులు లేక శిస్తులు నిజాయితీగా చెల్లించేవాడిగా ఉండాలి. (తీతు 3:1; రోమా 13:6-7; లూకా 20:25)
(బి) ఒకవేళ, అనుకొని సంఘటనగా ప్రభుత్వము దేవుని ధర్మశాస్త్రానికి వ్యతిరేకముగా ఆజ్ఞలను జారీచేసినప్పుడు (ఉదాహరణకు, విగ్రహాలను ఆరాధించమని, లేక సైన్యంలో చేరమని మనకు ఉత్తర్వులు జారీచేసినప్పుడు) అలాంటప్పుడు, మనము మనుష్యులకు కాకుండా తప్పక దేవునికే విధేయత చూపించాలి. (అపో. 5:29)
(సి) క్రైస్తవుడు తన తోటి క్రైస్తవుని (సహోదరుని) ఎట్టి పరిస్థితుల్లోను న్యాయస్థానమునకు అప్పగింపరాదు. (1కొరింథీ 6:18)

## 19.12 క్రైస్తవులు, పురుషుడు లేక స్త్రీ, వారి దేశ అభివృద్ధి కొరకు రాజకీయాలలో పాల్గొనవచ్చునా?

(ఎ) లేదు. ప్రభువైన యేసు ఆయన జాతి అభివృద్ధి కొరకు (యూదా దేశ అభివృద్ధి కొరకు) ఎంతమాత్రము ప్రయత్నించలేదు. తనను రాజుగా చేయవలెనని ప్రజలు ప్రయత్నించినను ఆయన తిరస్కరించాడు, మరియు ఏరకమైన స్థానాన్ని కానీ ఇతరుల మీద అధికారాన్ని కానీ, ఆయన త్రోసిపుచ్చాడు. ప్రభువునకు ఆయన యొక్క రాజ్యము "ఈలోకసంబంధమైనది" కాదని మరియు రాజ్యసువార్తను ప్రకటించడం తన ప్రథమ కర్తవ్యమని తెలిసే యుండెడిది. క్రైస్తవుడు ఈ లోకసంబంధమైన విషయాలను మరియు వాటిలో కలిసిపోకుండా ఎంతో జాగ్రత్తగా తప్పించుకోవాలి.
(బి) కొన్ని సార్లు క్రైస్తవులు అంగీకరించని, కొన్ని విషయాలను ప్రభుత్వము సంఘములో ప్రవేశపెట్టవచ్చు - ఉదాహరణకు యుద్ధంలో భాగస్తులవ్వడం, లేక జూదమును ప్రోత్సహించడం ఇలాంటివి ప్రభుత్వపరంగా అధికారికంగా జరిగినప్పటికీ సాధ్యమైనంతవరకు క్రైస్తవుడు

సమాజికపరమైన క్రియలకు దూరంగావుంటూ, తన శక్తిని, కాలాన్ని సువార్తను ప్రకటించడం కొరకు, అవసరంలోవున్న వారికి సహాయంచేయడం కొరకు ఉపయోగించాలి;. ఇది ప్రభువైన యేసు ద్వారా మనకు ఇవ్వబడిన ఒక ఉదాహరణ (యోహాను 6:15; లూకా 12:14; యోహాను 18:36; 2తిమోతి 2:4)

## 19.13 క్రైస్తవుడు, ఇతరులు రాజకీయ స్థానంపొందడానికి ఎన్నికలలో ఓట్లు వేయడంద్వారా ఆయా పార్టీ నాయకులకు సహాయం చెయ్యవచ్చా?

(ఎ) లేదు. ఓటువేయడం అనేది రాజకీయాలలో పాల్గొనడానికి ఆసక్తి కనుపరచడమే, మరియు క్రైస్తవుడు ఎంతమాత్రము రాజకీయాల్లో ఆసక్తి కలిగివుండరాదు. అయితే దేవుడు ఏరకమైన మనుష్యులనైనా సరే అధికారులుగాను, ప్రజా ప్రతినిధులుగాను నియమించినయెడల, వారు నీతితోను, జ్ఞానయుక్తంగాను పరిపాలించడానికి, వారికి సహాయం చెయ్యమని దేవుని ప్రార్థిస్తూవుండాలి. (దానియేలు 4:25; సామెతలు 21:1; 1తిమోతి 2:1,2)

## 19.14 క్రైస్తవుడు తిరస్కరించవలసిన ఏరకమైన ఉద్యోగములు కలవా?

(ఎ) అవును. క్రైస్తవుడు ఇతరుల మీద బలప్రయోగం చేయవలసివుండే ఏరకమైన ఉద్యోగాన్నైనా సరే తిరస్కరించాలి (యుద్ధ సైనికుడు లేక పోలీసు) క్రీస్తును తన సొంత రక్షకునిగా, నిత్యజీవమును పొందడానికి ఆయనను ఏకైక మార్గంగా స్వీకరించిన తరువాత, ఏ రకమైన అధికారస్థానానికి న్యాయంచేకూరుస్తాననే ప్రమాణం చెయ్యకూడదు. అలాంటి స్థానాలను వదులుకోవాలి. అంతే కాకుండా క్రైస్తవుడన్నవాడు, ఏ ఇతర వ్యక్తియెడల సద్భక్తితో ఉంటానని ప్రమాణం చేయకూడదు. ఒక్క ప్రభువైన యేసు క్రీస్తు యెడల తప్ప, దేనియందును భక్తిభావం కలిగివుండకూడదు.

(బి) క్రైస్తవుడు, క్రైస్తవేతర స్థితులన్నిటికీ దూరంగా ఉండాలి, ఉదాహరణకు, జూదశాలలో పనిచేయుటం (Gambling Clubs) లేక యుద్ధోపకరణాలు, తయారుచేయు ఫ్యాక్టరీలలో పనిచెయ్యటం, లేక మత్తుపదార్థాలు అమ్మే దుకాణాలలో పనిచెయ్యటం, లేక దుష్టత్వానికి సంబంధించిన పుస్తకాలు అమ్మే దుకాణాలలో పనిచెయ్యటం, ఇవన్నియు చెయ్యకూడదు. (1తిమోతి 5:22; 1థెస్స 5:22)

## 19.15 వివాహమునకు సంబంధించి బైబిలు ఉపదేశములు ఏమైనా ఉన్నవా?

(ఎ) వివాహమనునది "క్రీస్తునందు" మాత్రమే జరగాలి (1కొరింథీ 7:39)

(బి) క్రీస్తు తన సంఘము విషయంలో నమ్మకము, మరియు కనికరమును ఏరీతిగా కలిగియున్నాడో అదేరీతిగా, భార్య, భర్తలు ఒకరియెడల ఒకరు నమ్మకము, కనికరము

కలిగివుండాలి (1కొరింథీ 11:3; 14:34-35; ఎఫెస్సీ 5:22-33; కొలస్సీ 3:18-19; 1తిమోతి 2:8-15)

(సి) చిన్నపిల్లలు, తమ్మును ప్రేమించిన మరియు ఏ తల్లి తండ్రులైతే దేవునికి విధేయత కలిగి జీవించాలని బోధిస్తారో అలాంటి కుటుంబమునుంచి ఎదగ గలిగి ఉండాలి (2కొరింథీ 7:14; ఎఫెస్సీ 6:1-4; కొలస్సీ 3:20-21; 1తిమోతి 5:4)

(డి) విశ్వాసులు, వారి భార్యలకు లేక భర్తలకు ఎట్టి పరిస్థితులలోను విడాకులు (పరిత్యజించుట) ఇవ్వకూడదు. భార్య లేక భర్త అవిశ్వాసి అయినా కూడా ఎడబాయరాదు. (2కొరింథీ 7:10-13).